


మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 4 సంచిక : 51 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శుక్రవారం 18-07-2025 |
|---|---|---|---|---|---|



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

పెన్ సాక్షి 24×7

పెన్ సాక్షి Pen Sakshi News Channel

వి. లింగమూర్తి
ఎడిటర్ . కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
సెల్...9000367833
సెల్...8074937223






హంద్రీ నీవా జలాలకు హారతి ఇస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు జనార్దన్‌రెడ్డి, ఫరూక్, ఎమ్మెల్యే జయసూర్య, మంత్రి రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ, ఎమ్మెల్యే చరితారెడ్డి

## రాయలసీమను రతనాల సీమగా....

# మారుస్తాం..!!



### హంద్రీ నీవాకు నీరు వదిలి జలహారతి

- వంద రోజుల్లో కాలువ సామర్థ్యాన్ని రెట్టింపు చేశాం
- అసాధ్యమనుకున్న పనులను పూర్తిచేసి చరిత్ర సృష్టించాం
- ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 700 సేవలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి...
- రాయలసీమ డిక్లరేషన్ అమలుచేస్తాం... నారా లోకేశ్

**కర్నూలు :** రాయల సీమను రతనాల సీమగా మారుస్తానని.. సీమలోని ప్రతి ఎకరాకూ నీళ్లివ్వడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలోని హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీ నీవా సుజల స్రవంతి) పంపింగ్ స్టేషన్ నుంచి ఆయన గురువారం నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చారు. అనంతరం అల్లూరులో బహిరంగ సభలో మాట్లాడారు. 'రాయల సీమ చరిత్రలో నేడు ఒక శుభదినం. సీమను మార్చేది నీళ్లే. నేను ఇక్కడే పుట్టి పెరిగా. కరవు, కష్టాలు నాకు తెలుసు. అందుకే హంద్రీ నీవా పనులను వంద రోజుల్లోనే పూర్తి చేసి

..2వ పేజీలో

> ఒక పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం, రక్తం. నాకు సీమ అంటే నీళ్లు, ప్రజల భవిష్యత్తు. రాయల సీమను రాష్ట్రాని కి మణిహారంలా తయారు చేస్తా... చంద్రబాబు



## స్విమ్స్‌ను అత్యుత్తమ వైద్యసంస్థగా తీర్చిదిద్దుతాం

**: బీఆర్ నాయుడు**

**తిరుపతి :** తిరుపతిలోని స్విమ్స్‌ను అత్యుత్తమ వైద్యసేవా సంస్థగా తీర్చిదిద్దుతామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. స్విమ్స్‌లోని శ్రీపద్మావతి వైద్య కళాశాలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐవోసీఎల్) కార్పొరేట్ సామాజిక బాధ్యతగా రూ.22.01 కోట్ల విలువైన అత్యాధునిక 3టెస్లా ఎంఆర్ఐ స్కానర్, 4డీ సీటీ సిమ్యులేటర్‌ను అందించింది. వాటిని గురువారం స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, ఐవోసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. ఐవోసీఎల్ అందించిన అధునాతన వైద్య పరికరాలతో సంవత్సరానికి 2.5 లక్షల మందికి తక్కువ ఖర్చుతో ఎంఆర్ఐ, రేడియో థెరపీ సేవలు అందించవచ్చన్నారు. కార్యక్రమంలో తుడా ఛైర్మన్, తితిదే పాలక మండలి సభ్యుడు దివాకర్‌రెడ్డి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ రామ్, రేడియాలజీ విభాగాధిపతి విజయలక్ష్మి, ఐవోసీఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఐవోసీఎల్ తితిదేకు రెండు దశాబ్దాలుగా ఎల్పీజీని సరఫరా చేస్తోందని, తాజాగా మరో 30 సంవత్సరాలకు ఆ సంస్థతో ఒప్పందం కుదిరిందని బీఆర్ నాయుడు తెలిపారు. దేవస్థానం భవిష్యత్తు అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ నిల్వ కేంద్రం నిర్మాణానికి గురువారం ఆయన భూమిపూజ చేశారు.



## రాష్ట్రానికి భారీ వర్ష సూచన

**ఈ నెల 24 వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు అవకాశం**

**విశాఖపట్నం:** వేడి, ఉక్కపోతతో కొద్ది రోజులుగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 24 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. శుక్రవారం ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు,

2



## రాష్ట్రానికి 5 స్వచ్ఛ పురస్కారాలు

- 'సూపర్ స్వచ్ఛ లీగ్'లో విజయవాడ, గుంటూరు, తిరుపతి
- ప్రత్యేక విభాగంలో విశాఖపట్నం
- స్వచ్ఛ షెహర్ ఆఫ్ స్టేట్‌గా రాజమహేంద్రవరం

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత: గవర్నర్

- భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి వస్త్ర సంచులను వినియోగించాలి
- ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్‌బ్యాంక్ వితరణ చేపట్టడం అభినందనీయం
- మొదట నా నియోజకవర్గంలోని హెూటళ్లలో స్టీల్ గ్లాసులను ఉచితంగా పంపిణీ చేశాం
- 184గ్రామాల్లోని 276 మహిళా సంఘాలకు స్టీల్ పాత్రలను పంపిణీ చేస్తున్నాం



కోహెడలో స్టీల్ బ్యాంక్ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రులు సురేఖ, పొన్నం. చిత్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య

**సంగారెడ్డి:** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కోహెడలో గురువారం మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలతో కలిసి 39 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంకు వితరణతోపాటు వడ్డీలేని రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... "భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని

..2వ పేజీలో

## ప్రియాంకా గాంధీ భర్తకు....

# ఈడీ షాక్..!!

### ఆ కేసులో రాబర్ట్ వాద్రాపై ఛార్జ్‌షీట్ దాఖలు..

- గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో ఈ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసింది
- 3.53 ఎకరాల భూమిని అక్రమంగా కొనుగోలు చేశారని వాద్రాపై అభియోగాలు
- ఇప్పటికే ఈ కేసులో రాబర్ట్ వాద్రాను 18 గంటల పాటు ఈడీ విచారించింది
- గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు
- ఈ కేసులో పలుసార్లు వాద్రాను విచారించిన ఈడీ.. ఎట్టకేలకు ఛార్జ్ షీట్ దాఖలు
- ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు రూ.58 కోట్లకు అమ్మేసింది
- అక్రమ మార్గంలో రాబర్ట్ వాద్రా 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది
- భూమికి సంబంధించి ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని వాద్రా చెప్పారు

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఈడీ షాక్ ఇచ్చింది. గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలుసార్లు వాద్రాను విచారించిన ఈడీ.. ఎట్టకేలకు ఛార్జ్ షీట్ దాఖలు చేసింది.



> ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో ఈ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసింది. 3.53 ఎకరాల భూమిని అక్రమంగా కొనుగోలు చేశారని వాద్రాపై అభియోగాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో రాబర్ట్ వాద్రాను 18 గంటల పాటు ఈడీ విచారించింది.

2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఈ ఛార్జ్‌షీట్ దాఖలైంది. వాద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని వేరే సంస్థ నుంచి కేవలం 7.5 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు రూ.58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అక్రమ మార్గంలో రాబర్ట్ వాద్రా 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల

..2వ పేజీలో

పల్లె సాక్షి
pallesakshi2022@gmail.com



# రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** చూపించాం. కాలువలో ఇకపై 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. నంద్యాల జిల్లా మల్యాల నుంచి చిత్తూరు వరకు నీళ్లందుతాయి. మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తాం. వంద రోజుల్లో కాలువ సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం సాధ్యం కాదన్నారు. చేసి తీరాలని చెప్పి పూర్తి చేయించి రికార్డు సృష్టించాం. ఫలితంగా 40 టీఎంసీలను రాయలసీమకు పంపేందుకు అవకాశం కలిగింది. ప్రజాప్రతినిధులు, అధికారుల చిత్తశుద్ధికి అభినందనలు' అని ప్రశంసించారు.

హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి పది వేల క్యూసెక్కుల నీరు పారిస్తామని ప్రగల్భాలు పలికిన గత ప్రభుత్వం పది పైసలు కూడా ఖర్చు పెట్టలేదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. 'అదొక ఫేక్ పార్టీ. కుప్పం కాలువలో నీళ్లు లేకపోయినా సినిమా సెట్టింగ్ వేశారు. ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి పోశారు. ప్రారంభోత్సవం పూర్తయి వాళ్లు వెళ్లగానే నీళ్లన్నీ ఇంకిపోయాయి. అలాంటి డ్రామాలు కావాలా?' అని ప్రశ్నించారు.

**రాయలసీమ డిక్లరేషన్ అమలుచేస్తాం...** రాయలసీమ అభివృద్ధికి నారా లోకేశ్ ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించారని.. వాటన్నింటినీ అమలు చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ రానన్ని సీట్లు తెదేపాకు వచ్చాయని.. ప్రజలు చూపించిన ఆదరణను నిలబెట్టుకుంటామన్నారు. కేంద్రం రైతు భరోసా నిధులు విడుదల చేసిన వెంటనే అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల కారణంగా 8.50 లక్షలమందికి ఉద్యోగాలొస్తాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం 550 సేవలు అందిస్తున్నామని, ఆగస్టు 15 నుంచి 700 సేవలు అందుతాయని తెలిపారు.

జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ హంద్రీ నీవా పనులను ఎలాగైనా పూర్తి చేయాలన్న లక్ష్యంతో రాత్రి వేళలో ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లోనూ



పనులు చేశారన్నారు. నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాము వంద రోజుల్లో హెచ్ఎన్ఎస్ఎస్ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తే జగన్ ఐదేళ్లలో ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. 'చంద్రబాబు ఎగిరిపోతాడు' అంటూ నీచపు మాటలు మాట్లాడుతున్నారని.. కానీ ఆయన గల్లీ నుంచి దిల్లీ వరకు ఎదిగిపోతున్నారని గుర్తుచేశారు. ఎవరు ఎగిరిపోతారో చరిత్ర చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఎంపీ బైరెడ్డి శబరి, కలెక్టర్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

**వారు ఏం చేసినా సందేహంగానే చూస్తా..** 'వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. సాయంత్రానికి మాటమార్చారు. మర్నాడు 'నారాసుర రక్తచరిత్ర' అని రాయించి నేరాన్ని నాపై మోపేందుకు యత్నించారు. అలాంటి వారికి సామాన్యులు ఓ లెక్కా?' అని చంద్రబాబు వైకాపా నాయకులను ఉద్దేశించి పేర్కొన్నారు. ఇలాంటి వాళు రాజకీయాల్లో ఉంటే ఆడబిడ్డలకు రక్షణ ఏముంటుందని ప్రశ్నించారు. 'ఇకపై వారు ఏం చేసినా సందేహంగానే చూస్తా. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు పెట్టిస్తా. ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేస్తా. ఎవరైనా తోక జాడిస్తే కత్తిరిస్తా. ఒక పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం, రక్తం. నాకు సీమ అంటే నీళ్లు, మీ భవిష్యత్తు. రాయలసీమను రాష్ట్రానికి మణిహారంలా తయారుచేస్తా' అని సీఎం హామీ ఇచ్చారు.

**జీవితంలో మరచిపోలేని రోజు ఇది...** కర్నూలు జిల్లాలో 77,000 ఎకరాలకు, నంద్యాలలో 2,900 ఎకరాలు, అనంతపురంలో 1.18 లక్షల ఎకరాల చొప్పున ఫేజ్-1లో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఫేజ్-2లో అనంతపురం జిల్లాలో 33,617 ఎకరాలు, శ్రీ సత్యసాయిలో 1,93,383 ఎకరాలు, ఉమ్మడి కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరులో 1.40 లక్షల ఎకరాలకు నీరందుతుందన్నారు. 554 కి.మీ. పొడవునా కాలువ కింద జలాశయాల ద్వారా 6.02 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించనున్న ప్రాజెక్టుకు జలహారతి ఇచ్చిన ఈ రోజు తన జీవితంలో మరచిపోలేనిదని తెలిపారు. శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమైన నీరు తిరుపతి వేంకటేశ్వరస్వామి సమక్షానికి వెళ్లే పరిస్థితి రాబోతుందన్నారు. హంద్రీ నది నుంచి నీవా నది వరకు కాలువ నిర్మిస్తామంటే నాడు హేళన చేశారని, దానిని సుసాధ్యం చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ఆ కలను కన్నది ఎన్టీఆర్ అయితే, దానిని సాకారం చేసింది తెదేపా అని వివరించారు.

# చదువుకోవద్దన్న తల్లిదండ్రులు..

### మనస్థాపంతో బాలిక ఏం చేసిందంటే..?

చదువుకోసం ఓ బాలిక ఏకంగా ప్రాణాలే తీసుకుంది. తల్లిదండ్రులు ఉన్నత చదువులు వద్దు అన్నారని మనస్థాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మెదక్ జిల్లాలో జరిగింది. బిడ్డ మరణంతో తల్లిదండ్రులు రోదిస్తున్నారు. చదువు మాన్పిస్తే ఇలా చేస్తుందని అనుకోలేదని దు:ఖిస్తున్నారు.



కొందరికి చదవు అంటే ప్రాణం. పేదరికం అడ్డొచ్చినా.. కష్టాలను అధిగమించి మరీ ఉన్నత స్థానాలకు చేరుకుంటారు. అనుకున్న లక్ష్యానికి పేదరికం అడ్డుకాదని ఎంతో మంది నిరూపించారు. మరికొంత మంది పేదరికంతో చదవును మధ్యలోనే ఆపేసిన ఘటనలు లేకపోలేదు. చదవుకోసం ఓ బాలిక ఏకంగా ప్రాణాలే తీసుకుంది. తల్లిదండ్రులు ఉన్నత చదువులు వద్దు అన్నారని మనస్థాపం చెంది ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మెదక్ జిల్లాలో జరిగింది. మెదక్ జిల్లా నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సులేమాన్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం. కూలీ పనికి వెళ్తే కానీ కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి. దీంతో పిల్లలను స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఇదే క్రమంలో సులేమాన్ రెండవ కూతురు మహమ్మద్ మదిహా(15) 10వ తరగతి మంచి మార్కులతో పాస్ అయ్యింది. ఆమెకు కామారెడ్డిలోని మైనార్టీ కాలేజీలో ఇంటర్మీడియట్ సీట్ లభించింది. కానీ ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో తల్లిదండ్రులు ఇంటర్ వద్దన్నారు. బిడ్డ చదువుకుంటానని మొండికేయగా.. ఎన్నోసార్లు నచ్చ చెప్పారు. కానీ మదిహకు చదవు అంటే ప్రాణం. ఆ చదువునే తల్లిదండ్రులు వద్దని చెప్పడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బిడ్డ మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అయ్యారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నీట్ కౌన్సెలింగ్‌పై ఉచిత వెబినార్

వైద్యవిద్యలో ప్రవేశం కోసం నిర్వహించే 'నీట్' కౌన్సెలింగ్‌పై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అభ్యర్థుల అవగాహన కోసం ఈనాడు- చదువు, శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ సంయుక్తంగా ఆన్‌లైన్‌లో ఉచిత వెబినార్‌ను జూమ్ ప్లాట్‌ఫామ్‌పై నిర్వహించనున్నాయి.

**సమయం:** ఈ నెల 20 (ఆదివారం) ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (వరంగల్) వైస్ ఛాన్సలర్ డా. పి.వి. నందకుమార్‌రెడ్డి, డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (విజయవాడ) రిజిస్ట్రార్ డా. వేమిరెడ్డి రాధికారెడ్డి, అనుభవజ్ఞులైన అధ్యాపకులు పాల్గొంటారు. నీట్ కౌన్సెలింగ్ కీలక అంశాలు, రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ మెలకువలు, కాలేజీల ఎంపికలో జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తారు. నీట్ కౌన్సెలింగ్‌కు హాజరవుతున్న అభ్యర్థులు, తల్లిదండ్రులతో పాటు కౌన్సెలింగ్ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలనుకునేవారు ఎవరైనా ఈ వెబినార్‌లో ఉచితంగా పాల్గొనవచ్చు.

# రాష్ట్రానికి భారీ వర్ష సూచన

**(మొదటిపేజి తరువాయి)** కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని తెలిపారు. శనివారం ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగాయి. తుని, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, నందిగామ, గన్నవరం, జంగమేశ్వరపురం, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 6 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా, శ్రీకాకుళం, ఏలూరు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాత్రి 8 గంటల వరకు అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లా ఉటుకూరులో 70.25 మి.మీ. వర్షపాతం నమోదైంది. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ.. 67,986 క్యూసెక్కుల వరద నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పరీవాహక ప్రాంతాల్లోని జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 57,845 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 881.20 అడుగులు, నీటినిల్వ 194.7599 టీఎంసీలుగా నమోదైంది.

# ప్రియాంకా గాంధీ భర్తకు ఈడీ షాక్..!!

**(మొదటిపేజి తరువాయి)** పాటు ఆయన్ని ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. 2012లో అశోక్ ఖేమ్కా అనే ఆఫీసర్ ఆ ల్యాండ్ మ్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ కేసుకు సంబంధించి 2018లో వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు అప్పటి హర్యానా సీఎం భూపేందర్ సింగ్ హుడా సహా డీఎల్ఎఫ్ కంపెనీలను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఈ కేసును కక్షపూరితంగా పెట్టారని.. భూమికి సంబంధించి ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని వాద్రా చెప్పారు. గాంధీ కుటుంబ వ్యక్తిని కావడం వల్లే అక్రమకేసును నమోదు చేశారని ఆరోపించారు.


# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత: గవర్నర్

తగ్గించడానికి వస్త్ర సంచులను వినియోగించాలి. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్లాస్టిక్ వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు మంత్రి పొన్నం తన తండ్రి పొన్నం సత్తయ్య పేరిట ఏర్పాటుచేసిన ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్‌బ్యాంక్ వితరణ చేపట్టడం అభినందనీయం. సిద్దిపేట జిల్లాలో మొదలైన ఈ చక్కటి కార్యక్రమాన్ని కొనసాగించడం బాగుంది" అని ప్రశంసించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... "మొదట నా నియోజకవర్గంలోని హోటళ్లలో స్టీల్ గ్లాసులను ఉచితంగా పంపిణీ చేశాం. రెండో దశలో భాగంగా కుటుంబ సభ్యుల సహకారంతో 184గ్రామాల్లోని 276 మహిళా సంఘాలకు స్టీల్ పాత్రలను పంపిణీ చేస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి 5 స్వచ్ఛ పురస్కారాలు

**'సూపర్ స్వచ్ఛ లీగ్'లో విజయవాడ, గుంటూరు, తిరుపతి**
**ప్రత్యేక విభాగంలో విశాఖపట్నం**
**స్వచ్ఛ షెహర్ ఆఫ్ స్టేట్‌గా రాజమహేంద్రవరం**

**దిల్లీ:** కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 పోటీలో ఏపీ ఐదు అవార్డులు కైవసం చేసుకుంది. 10 లక్షల జనాభా పైపడిన నగరాల సూపర్ స్వచ్ఛ లీగ్ కేటగిరీలో విజయవాడ, 3-10 లక్షల జనాభా కేటగిరీలో గుంటూరు, మూడు లక్షల లోపు జనాభా విభాగంలో తిరుపతి పురస్కారాలు గెలుచుకున్నాయి. దిల్లీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఆయా నగరాల మేయర్లు, కమిషనర్లు పురస్కారాలు అందుకున్నారు. ప్రత్యేక కేటగిరీలో జీవీఎంసీ విశాఖపట్నం, ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్ ఆఫ్ ది స్టేట్ కేటగిరీలో రాజమహేంద్రవరం మినిస్టీరియల్ అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఇండౌర్ వరుసగా ఎనిమిదోసారి పరిశుభ్ర నగరంగా అవార్డు గెలుచుకుంది. తర్వాత వరుసలో సూరత్, నవీ ముంబయి, విజయవాడలు నిలిచాయి. 3-10 లక్షల జనాభా కేటగిరీలో నోయిడా,



చండీగఢ్, మైసూరు, ఉజ్జయిన్, గాంధీనగర్, గుంటూరులు, మూడు లక్షల లోపు జనాభా కేటగిరీలో కొత్త దిల్లీ, తిరుపతి, అంబికాపుర్, లోనావాలాలు అవార్డులను సొంతం చేసుకొన్నాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో 14 కోట్ల మంది ప్రజలు పాల్గొన్నట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ తెలిపింది. ఇందులో వచ్చిన ఫలితాలను అనుసరించి మొత్తం నాలుగు కేటగిరీల్లో 78 అవార్డులు ప్రకటించింది. గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ పాల్గొని మంత్రిత్వ శాఖ స్థాయి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. జాతీయస్థాయి అవార్డులు పొందేలా స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టిన అధికారులను అభినందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ప్రతినెలా మూడో శనివారం ఓ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వచ్ఛ భారత్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు గుర్తుచేశారు. తద్వారా సీఎం స్వచ్ఛతపై ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు చెప్పారు. దానివల్లే ఇప్పుడు ఐదు అవార్డులు వచ్చాయన్నారు. పట్టాభిరాం మాట్లాడుతూ.. భవిష్యత్తులోనూ స్వచ్ఛత విషయంలో ఏపీని ఆదర్శంగా నిలుపుతామని వెల్లడించారు.

# పారిపోతూ పోలీసులకు చిక్కిన ప్రేమ జంట..

### ఆ తర్వాత అదిరే ట్విస్ట్..?

**పారిపోయి పెళ్లి చేసుకోవాలనుకున్న ప్రేమ జంట పోలీసులకు చిక్కింది. అయితే తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని.. తమకు రక్షణ కల్పించాలని కోరడంతో పోలీసులు ఓ నిర్ణయానికి వచ్చారు. తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి సమక్షంలోనే ప్రేమ జంటకు పెళ్లి చేశారు.**

ఓ యువతి, యువకుడు ప్రేమించుకున్నారు. ఇద్దరు మేజర్లు కావడంతో పెళ్లి చేసుకోవాలనుకున్నారు. అయితే కులాలు వేరు కావడంతో పెద్దలు వద్దన్నారు. దీంతో



పెళ్లి చేసుకొని జీవితాంతం ఒక్కటిగా ఉండాలనుకున్న దూరంగా వెళ్లిపోయి బతకాలని ప్రేమ జంట భావించింది. ఈ మేరకు పక్కా ప్లాన్ వేసుకుని.. కారులో పారిపోయే ప్రయత్నం చేసింది. అయితే పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీలతో వారి ప్లాన్ బెడిసికొట్టింది. పోలీసులు అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన అన్నమయ్య జిల్లా రొంపిచర్లలో జరిగింది. ప్రేమికులను కేవీ పల్లి మండలం మహల్ రాజుపల్లికి చెందిన వంశీ, నందినిగా పోలీసులు గుర్తించారు. పెద్దలు అడ్డు చెప్పడంతోనే పారిపోయే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు. తమకు పెద్దల నుంచి ప్రాణహాని ఉందని.. భద్రతా కల్పించాలని ప్రేమజంట పోలీసులను కోరింది. వారు పెళ్లి చేసుకునేందుకే పారిపోతున్నట్లు నిర్ధారించుకున్న పోలీసులు.. తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు వచ్చాక వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. యువతి, యువకుడు మేజర్లు అని.. ఇష్టపడ్డవారిని వీడతీయొద్దని నచ్చజెప్పారు. తల్లిదండ్రుల సమక్షంలోనే ప్రేమజంటకు పెళ్లి జరిపించారు. ఆ తర్వాత తల్లిదండ్రులతో వారిని పంపించారు. ఆ జంటకు తల్లిదండ్రులు ఏమైనా హానీ తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు సీఐ సూర్యనారాయణ హెచ్చరించారు. దీంతో పెద్దలకు భయపడి పారిపోయే ప్రయత్నం చేసిన పెళ్లి జంట ఎట్టకేలకు పోలీసుల కంటపడి ఒకటయ్యారు.

# అందమైన సాగరతీరంలో కిడ్నీ రాకెట్ కలకలం..!

### విచారణలో విస్తుబోయే వాస్తవాలు..

**అందమైన సాగరతీర నగరం విశాఖ.. కొందరు అక్రమార్కుల బారినపడి కొన్ని విషయాల్లో మసకబారిపోతోంది. అడపా దడపా డ్రగ్స్ రాకెట్లు, సీజన్‌కోసారి కిడ్నీ అమ్మకం దందాలు.. పోలీసుల్ని సైతం హైరానా పట్టిస్తున్నాయి. లేటెస్ట్‌గా ఒడిషా కేంద్రంగా ఒక కిడ్నీ రాకెట్ విశాఖ మీద కన్నేసినట్టు ఖాకీలకు వాసనొచ్చింది. ప్రాణం**




**పోయాల్సిన డాక్టర్లే కిడ్నీ బ్రోకర్లుగా మారడం ఇక్కడ బాధాకరమైన కొసమెరుపు.**

వైజాగ్‌లోని ఒక హోటల్‌ను అడ్డాగా మార్చుకుని కిడ్నీ వ్యాపారానికి పాల్పడే ముఠా ఒకటి విశాఖ పోలీసుల రాడార్‌లోకొచ్చింది. జనవరి 27న తొలిసారి ఫోన్ చేసి.. ముగ్గురు వ్యక్తుల్ని రంగంలోకి దింపారు. వాళ్లు అక్కడ ఒక హోటల్‌లో రెండురోజులుండి.. రాత్రికి రాత్రి రూమ్ రెంట్ కూడా పే చెయ్యకుండా జంప్. రెండోసారి మే16న అతడే ఫోన్ చేసి రూమ్ తీసినా.. ఎవ్వరూ రాకపోవడంతో రూమ్ క్యాన్సిలైంది. కట్‌చేస్తే.. ఇది థర్డ్ టైమ్.. జూన్ 29న అదే డాక్టర్ ఫోన్ చేసి రూమ్ బుక్ చేశాడు. జూన్ 30న రంగబాబు, ఏసురాజు ఇద్దరు ఫ్రెండ్స్ హోటల్‌లో దిగారు. ఆర్థిక బాధలతో కిడ్నీ అమ్ముకుంటున్నా అని రంగబాబు చెప్పడంతో, వద్దని వారించి అతడి ఫ్యామిలీకి ఫోన్ చేశాడు ఏసుబాబు. వాళ్లతో వాగ్వాదం జరుగుతుండగా.. హోటల్ సిబ్బందికి సందేహమొచ్చి పోలీసులకు ఉప్పందించారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని వివరాలు ఆరా తీస్తే.. కిడ్నీ కొనడం కోసం ఒడిషాకు చెందిన ఒక డాక్టర్ తమనిక్కడికి రప్పించాడని తెలిసిందంతా కక్కేశారు. ఎవరా డాక్టర్ అని ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్. అతడు పంపిన మెసేజ్‌ల ఆధారంగా నిజంగానే డాక్టరా, లేక కిడ్నీ బ్రోకరా కూపీ లాగుతున్నారు పోలీసులు. ఏలూరు జిల్లా రంగయ్యపాలెంకు చెందిన రంగబాబు, అతడి స్నేహితుడు ఏసుబాబు... ఆర్థిక అవసరాల కోసం కిడ్ని అమ్మేందుకు సిద్దపడి%ొ% విశాఖ వచ్చి ఇలా కిడ్నీ దందాగాళ్ల ఉచ్చులో చిక్కారు. వాళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చి, కేసు నమోదు చేసి కూపీ లాగుతున్నారు ఫోర్త్ టౌన్ పోలీసులు. కిడ్నీ రాకెట్ పనిచేయాలంటే.. పాత్రలు, పాత్రధారులు, సూత్రధారులు ఇలా పెద్ద తతంగమే ఉంటుంది. దాని అంతు చూసే పనిలో ఉంది వైజాగ్ పోలీస్. మన దేశంలో ఆర్థిక సమస్యల కారణంగా కిడ్నీలను అమ్మాలన్నా, ఆరోగ్య అవసరాల కోసం కిడ్నీల్ని కొనాలన్నా అంత ఆషామాషీ కాదు. కిడ్నీ మార్పిడి కోసం ప్రత్యేకంగా ఒక చట్టమే ఉంది. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ ఆర్గాన్స్ యాక్ట్. దీని ప్రకారం.. మన ఇష్టపూర్వకంగా ఐనాసరే రక్తసంబంధం లేని వ్యక్తికి కిడ్నీ ఇవ్వడం నేరం. ఎమర్జెన్సీ కండిషన్‌లో అటువంటి కిడ్నీ మార్పిడి ఏదైనా చేయాలన్నా దాన్ని నిర్ధారించడానికి ఒక చట్టబద్ధమైన కమిటీ ఉంది. వారినుంచి అనుమతి తీసుకున్నాకే.. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరగాలి. ఒకవేళ బ్రెయిన్‌డెడ్ పేషెంట్ దగ్గర కిడ్నీ తీసుకున్నా.. దాని మార్పిడి కోసం కొన్ని నియంత్రణలు పాటించాల్సిందే. సో.. చట్టాన్ని మీరి ఉల్లంఘించి కిడ్నీ అమ్మడానికి ఎవరు ప్రయత్నించినా పట్టుబడ్డం ఖాయం.ఇంత పకడ్బందీ యంత్రాంగం ఉన్నా.. కిడ్నీ రాకెట్ గాళ్లు మాత్రం రెచ్చిపోతూనే ఉన్నారు. ఆర్థికబాధలతో కుమిలిపోయే పేదల్ని గుర్తించి, మాయమాటలు చెప్పి, నకిలీ డాక్యుమెంట్లు క్రియేట్ చేసి కిడ్నీ కొనుగోళ్లు అమ్మకాలు సాగిస్తూ కోట్లు గడిస్తున్నారు దళారీలు. ఇందులో ఆస్పత్రి సిబ్బంది, స్వయానా డాక్టర్లు కూడా కిడ్నీ రాకెట్‌కు చేదోడుగా ఉంటున్నారు. 2024 జూలైలో ఢిల్లీలో, తర్వాత ఈ ఏడాది మేలో పూణేలో హైప్రొఫైల్ కిడ్నీ రాకెట్లను ఛేదించారు పోలీసులు. కిడ్నీ కోసం ఎంతైనా ఖర్చు చెయ్యగల ఎన్నారైల జాబితా కూడా వీళ్ల దగ్గర దొరికింది. కిడ్నీ రాకెట్ అనే ముతక వ్యవహారం ఇండియన్ హెల్త్‌కేర్ ఇండస్ట్రీ మీదే మాయనిమచ్చలా తయారైంది. హైదరాబాద్‌లో కిడ్నీదాతకు కేవలం నాలుగు లక్షలిచ్చి.. ఒక రోగి నుంచి 50 లక్షలకు అమ్ముకున్న దందా ఒకటి బైటపడింది. ఈ లెక్కన మన దేశంలో కిడ్నీ మార్కెట్ సైజ్ ఏ రేంజ్‌లో నడుస్తోందో అర్థమౌతుంది. విశాఖ కేంద్రంగానే గతంలో రెండుమూడు సార్లు కిడ్నీ అమ్మకాలకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. పేరుమోసిన డాక్టర్లే అరెస్టయ్యారు. పెందుర్తిలో కిడ్నీ దందాకు పాల్పడుతూ ఒక ముఠా గుట్టు రట్టయింది. వీళ్లంతా ఒడిషా, జార?ండ్ రాష్ట్రాలమీదుగా నెట్‌వర్క్ నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవలే కొకైన్ కేసులో ఒక డాక్టర్ అరెస్ట్ కావడం.. కిడ్నీ వ్యవహారాల్లో కూడా డాక్టర్ల ప్రమేయం ఉండడంతో వైద్యరంగంపై కూడా స్థానికంగా సందేహాలు మొదలయ్యాయి. తాజా కేసులో ఒడిషాకు చెందిన డాక్టర్ ఆచూకీ కోసం కూపీ లాగుతున్న పోలీసులు.. కిడ్నీ కేడీల ఆట కట్టిస్తారా చూడాలి.

## ఉద్యోగాన్ని పనిగా కాకుండా సేవగా...
# పరిగణించండి : ఆర్డీఓ సువర్ణ

**పుట్టపర్తి** : చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, మిషన్ వాత్సల్య , వైద్యశాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి మండల సమాఖ్య సమావేశపు భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ పనిగా కాకుండా కమ్యూనిటికి సేవ చేసే భాగ్యంలా






భావించి పని చేస్తే అందులో సార్థకత లభిస్తుందని తెలిపారు. పుట్టపర్తి డివిజన్ స్థాయిలోని వైద్య శాఖలో ఉన్న ఏ.యన్ యం,యం యల్ హెచ్ ఓ, ఆశా కార్యకర్తలకు లైంగిక , పునరుత్పత్తి, ఆరోగ్యం , హక్కులు గురించి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వైద్య శాఖలోని కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కమ్యూనిటికి దగ్గరలో ఉండి సేవలు అందిస్తారని లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, లైంగిక పునరుత్పత్తి హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలనిఆరోగ్యం అనేది పూర్తి శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు యొక్క స్థితి , వ్యాధి లేదా బలహీనత, పునరుత్పత్తి శక్తి గ్రామీణ ప్రాంతాల్లో నిర్లక్ష్యానికి గురైన బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,రోజు వారీ కార్యక్రమాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని బాలల హక్కులు కాపాడటం పిల్లల చట్టాలు అములు చేయడం బాలలకు బాల్య వివాహాలు జరగకుండా చూడటం. క్రమం తప్పకుండ పిల్లల యొక్క ఆరోగ్య తనిఖీలు, ప్రత్యేకించి బాలికల నెలసరి గురించి వాకబు చేయడం. అవగాహన కల్పించాలనిపిల్లల లైంగిక దోపిడీని ఆఫ్లైన్ , ఆన్లైన్ లో దుర్వినియోగం జరగకుండా అవగాహన కల్పించాలని, కౌమారదశలో ఉన్నవారిలో ఆన్లైన్ డిజిటల్ భద్రతా అవగాహన , సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగాన్ని ప్రోత్సహించండం. పుట్టపర్తి డివిజన్లోని ప్రతి బిడ్డకు సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించాలని ఆర్డీవో కోరారు. ఈ సందర్భంగా సైబర్ భద్రత గురించి తెలిపే పుస్తకాన్ని విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సీఐఎఫ్ జిల్లా కోర్డినేటర్ కొండప్ప, డిసిపిఓ మహేష్, వైద్యశాఖ చంద్రనాయక్,,సుశీలమ్మ డిప్యూటీ హెచ్ ఈఓ లు రామ్మోహన్ హెల్త్ సూపర్వైసర్, సోసియల్ వర్కర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు
# ఏర్పాటు చేయండి

**విద్యుత్ శాఖ సీఎండీ సంతోషరావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**తిరుపతిలోని కార్యాలయంలో సీఎండీకి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే**

**అనంతపురం** – అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ సీఎండీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. –



తిరుపతిలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపీ కార్యాలయంలో సీఎండీ సంతోష రావును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. నగరంలో కొన్ని చోట్ల అదనంగా సబ్ స్టేషన్లను నిర్మించాల్సి ఉందన్నారు. ఇప్పటికే స్థల సేకరణ కూడా చేస్తున్నామని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. అలాగే నూతన ట్రాన్స్ ఫార్మర్లు కూడా రూరల్ పరిధిలో ఎక్కువగా అవసరం ఉందన్నారు. వాటిని కూడా మంజూరు చేయాలని కోరారు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్లు ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని వాటిని పూర్తిగా మార్చాల్సి ఉందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. దీనిపై సీఎండీ సంతోషరావు సానుకూలంగా స్పందించారు. అనంతపురం జిల్లా ఎస్ఈతో మాట్లాడి వెంటనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు.

# పకడ్బందీగా ఆధార్ నమోదు

**డిఆర్ఓ మలోలా**

**అనంతపురం** : జిల్లా వ్యాప్తంగా ఆధార్ నమోదుప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలనిఆధార్ నమోదు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే అందుకు



బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ మలోలా హెచ్చరించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆధార్ నమోదు ప్రక్రియపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారులు సమన్వయంతో మీ- సేవ , నెట్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అలాగే ఐదేళ్లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మాండేటరీ బయోమెట్రిక్ 8,2002 దాకా ఐదు సంవత్సరాల వయసు నుంచి 17 సంవత్సరాల వయసు వరకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని పేర్కొన్నారు. ఆధార్ నమోదుకుసంబంధించి రాష్ట్రస్థాయిలో మన జిల్లా2 స్థానంలో ఉందని, 5.56. శాతం మాత్రమే పెండింగ్ ఉన్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు ఆధార్ నమోదు 100% పూర్తి కావాలని ఈ ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా 229 ఆధార్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. అందులో72 గ్రామ మరియువార్డుసచివాలయాలు, ఈ సేవ కేంద్రాలు,16,పోస్ట్ ఆఫీసులు9,.బిఎస్-ఎల్ ఎన్ ఆఫీసులు 6 ,బ్యాంకులు 21 దాకా ఉన్నట్లు తెలిపారు. వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయా ల ద్వారా ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేట్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లల జనాభా దాదాపు22,5335ఉండగా, ఈ ఏడాది జూన్ 30 తేదీ నాటికి 1, 75213 మందికి ఆధార్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు తప్పనిసరి అని అన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆధార్ అనుసంధానంగా ఉంటుందని వెల్లడించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య ఐసిడిఎస్ ,గ్రామ, వార్డు సచివాలయ అధికారులు సమన్వయంతో ఆధార్ ప్రక్రియ నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారి నారపరెడ్డి, డిపిఓ ఏ.వో. నాగరాజు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు


# పిల్లలు.... కిరణ జన్య సంయోగ క్రియ అంటే ఏమిటి?

**వణుకు వారిపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**మిట్టపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర కు నీరాజనాలు పలికిన విద్యార్థులు**

**ఓడి చెరువు** :











పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓడి చెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలో ఇంటింటి కార్యక్రమానికి విచ్చేసిన ఆమె వణుకువారిపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితం లో స్థాన విలువలు ,సైన్సులో కిరణజన్య సంయోగ క్రియ అనగా మొక్కలు సూర్యకాంతి సమక్షంలో వాతావరణం లోని కార్బన్ డయాక్సైడ్ ని వినియోగించుకొని పిండిపదార్థాలను తయారుచేసే జీవ రసాయనిక చర్య అన్నారు. ఈ జీవరసాయన ప్రక్రియలో మొక్కలు సూర్యకాంతి శక్తిని వినియోగించుకొని కార్బన్ డయాక్సైడ్, నీటిని ఆక్సిజన్, పిండి పదార్థాలుగా మారుస్తాయన్నారు. మొక్కల పత్రముల కణములలో గల హరితరేణువు (క్లోరోప్లాస్టు) అనే కణాంగం లో జరుగును అని హరితరేణువులో ఉండే పత్రహరితం అనే వర్ణద్రవ్యం కాంతిని గ్రహించడానికి ఉపయోగపడు తుందనీ అనే పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని అక్కడున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు వినూత్నమైన రీతిలో విద్యాబోధన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మిట్టపల్లి ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. అక్కడ విద్యార్థులు ఎమ్మెల్యేకి పూల వర్షం కురిపిస్తూ ఎంతో ఆప్యాయంగా ఘన స్వాగతం పలికారు. పాఠశాలలోని హెచ్ఎం కార్యాలయానికి వెళ్లి పనిచేసే ఉపాధ్యాయులతో పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆమె ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులకు సౌకర్యవంతంగా డైనింగ్ హాల్ ను ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మెల్యే ను ప్రత్యేకంగా కోరారు.విద్యార్థుల సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

**బుక్కపట్నం** : క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యము వహించరాదని ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, డిటిసి సూపర్వైజర్ ఆబీద్ భాషా ఆయన ఆధ్వర్యంలో బుక్కపట్నం మండల



పరిధిలోని ధూపం పల్లి గ్రామంలో గురువారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సురేష్ ఎమ్మెల్యే హెచ్ పి సుమలత టీబి హెచ్వి రాజేశ్వరి ఆశాలు రామలమ్మ చంద్రావతి చిన్ని 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన
# ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

**అనంతపురం** – అనంతపురం నగరంలోని ఎంపీ కార్యాలయంలో గురువారం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల్లో లబ్ధిదారుల కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సకల వనజ, జోగి జయమ్మ, ఎన్.మహ మ్మద్ గౌస్, తలారి మణికంఠ, కీర్తిశేషులు బేధడాలా నారాయణ రెడ్డి



(బి.శ్రీరామ్ రెడ్డి) మరియు ఎక్కలూరి మమతకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 10,06,316 రూపాయలకు సంబంధించిన చెక్కలను ఎంపీ పంపిణీ చేశారు. – ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక, అనేక రకాలుగా మానసికంగా, ఆర్థికపరంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహాయం అందిస్తానని చెప్పి, ఈరోజు క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశామని తెలిపారు. మాకు మరియు మా కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వానికి, పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిట్టపల్లి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను
# ప్రజలకు వెల్లడించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**ఓడి చెరువు:** నియోజకవర్గం లోని ఓబుళదేవరచెరువు మండలంలోని మిట్టపల్లి పంచాయితీ లోని వణుకువా రిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలోనీ వణుకువారిపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. మిట్టపల్లి పంచాయతీ వణుకు వారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని తెలిపారు. అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమార్థవంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీల్లో ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 7000 రూపాయలు రైతు ఖాతాలో అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి సామర్థ్యాలు ముఖ్యమంత్రులు ఉన్నాయన్నారు. సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేసి అందులో మంచి,చెడు లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. 2019 నుంచి 2004 కొనసాగిన వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక చీకటి పాలన సాగిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు 2 రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే నా ఆశయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను వారికి ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. వణుకు వారి పల్లి లో వైసీపీ సర్పంచ్ నిర్వాకంతో గ్రామంలో కనీసం త్రాగడానికి నీళ్లు కూడా అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. తప్పకుండా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అక్కడే ఉన్న ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే నీటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఓడి చెరువు మండలంలో 108 సర్వీసు సకాలంలో ప్రజలకు సేవలు అందించడం లేదని , 108 వాహన సిబ్బంది నిర్వాహకం వల్ల తన కుమారుడు ముబారక్ ప్రాణపాయస్థితికి చేరుకున్నారని ఇనగలూరు చెందిన మౌలాసాబ్ ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. తప్పకుండా ఈ విషయంపై జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందుకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు టిడిపి మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర , సహకార సొసైటీ నూతన అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా ,బోయపల్లి శివారెడ్డి , మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి ,జెరిపిటి అంజనప్ప , పీట్ల సుధాకర్ , మల్లాపల్లి కళ్యాణి , ఓబుల్ రెడ్డి , మున్నాఫ్ , వెంకట రంగారెడ్డి , నిజాంఖాన్ , లక్ష్మీనారాయణ రెడ్డి , చంద్ర ,సుధాకర్ నాగేంద్ర ,జాకీర్ సాబ్, బాలకృష్ణ రెడ్డి , కొత్త సుధాకర్ రెడ్డి ,కంచి సురేష్ గంటా శ్రీనివాసులు ,సుధాకర్ , ఆరిఫ్ ఖాన్ ,కుమార్ రాయల్, నాగరాజు , సుభాషిని ,నాగవేణి ,మస్తానమ్మ ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె సాక్షి



# రెవెన్యూ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.

**అనంతపురం** : రెవెన్యూ పెండింగ్ పనుల పై ప్రత్యేక దృష్టిని సారించి పూర్తిస్థాయిలో ఆయా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సెక్టార్ పై డిఆర్ఓ మలోలా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రిజిస్టర్, డీఎస్ఓ, తాసిల్దార్ లో సిఎస్డిటిలు, నియోజకవర్గ మండల సర్వేయర్లు తదితరులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏపీ సేవలు, పౌరసరఫరా, రీ



సర్వే, ఏపీఐఐసీ ఎంఎస్ ఎం ఈ, ఎనర్జీ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మండల తాసిల్దార్ లు పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చాలామంది తాసిల్దారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపవలసి ఉందని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రీ సర్వే పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. వెబ్ లాండింగ్ ప్రక్రియను ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని, రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్ పనులను నివేదించాలని, పౌర సరఫరాలకు సంబంధించి వృద్ధులు వికలాంగులకు నెలాఖరులోపు ఇంటింటి రేషన్ పంపిణీ కచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవోలు, తాసిల్దార్ లు ,సీఎస్డిటిలు ఎఫ్. పి షాపును తనిఖీ చేయాలని అలాగే ఎమ్మెల్వో పాయింట్ల పర్యవేక్షణ జరగాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్ఓ నారాయణ, ఎస్.ఈ. ఏపీ ఎస్పీడీసీఎల్ శేషాద్రి శేఖర్, ఏపీఐఐసీ మేనేజర్ సాగర్ ఎస్డిసి తిప్పేనాయక్ కలెక్టరేట్ సూపర్డెంట్లు యోగేశ్వరిదేవి, రియాజుద్దీన్ పిజిఆర్ఎస్ తాసిల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

---

## సిద్దయ్యగుట్టలో విషసర్పాలపై
# మంత్రి జాగ్రత్త

**వెంటనే అధికారుల తనిఖీ**

**ఓల్డ్ గెస్ట్ హౌస్ ప్రాంగణాన్ని పార్క్‌గా అభివృద్ధి చేస్తాం**

**సమస్య వినగానే స్పందించే ప్రభుత్వం అంటే ఇదే!.**

**పెద్ద మాటలు చెప్పడం కాదు... చిన్న సమస్యకూ పరిష్కారం ఇవ్వడమే మా ధ్యేయం!. - హరీష్ బాబు**

**ధర్మవరం** : ధర్మవరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి గౌరవనీయులు సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందనను



రేకెత్తించింది. పాదయాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ పరిష్కార చర్యలు ప్రారంభించింది. సిద్దయ్యగుట్ట ప్రాంతంలోని ఓల్డ్ మునిసిపల్ గెస్ట్ హౌస్ ప్రాంగణం నుండి విషసర్పాలు వెలువడుతున్నట్టు అక్కడి నివాసితులు మంత్రి కి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ప్రజల భద్రతను మొదటి ప్రాధాన్యంగా చూసే మంత్రి కుమార్ యాదవ్, సంబంధిత అధికారులకు తక్షణమే సూచనలు జారీ చేశారు, ఈ సందర్భంగా గురువారం ఉదయం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్, ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా అధికారులు ఆ ప్రదేశాన్ని తక్షణ శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకూడదన్న లక్ష్యంతో ఆ ప్రదేశాన్ని ఒక చిన్న పార్క్‌గా అభివృద్ధి చేయడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, సురక్షితమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చేయడం కోసం అధికారులకు హరీష్ బాబు అనేక సూచనలు ఇచ్చారు. ప్రజల భద్రత మరియు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ యంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని హరీష్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి పాదయాత్ర కేవలం సందర్శన స్థాయిలో నిలకడ పడకుండా, ప్రజల సమస్యలు నేరుగా విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఒక ప్రజానుకూల మాదిరిగా నిలుస్తోంది. ప్రజల విశ్వాసానికి తగ్గట్టు ఎన్డీఏ కూటమి ప్రభు త్వం ప్రతి సమస్యను చురుకుగా పట్టుకుని పరిష్కారం దిశగా అడుగులు వేస్తోందని, ధర్మ వరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని హరీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా అధ్యక్షులు ఓబులేష్, ఓం ప్రకాష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

### వచ్చే వారంలో ఉరవకొండ, తాడిపత్రిలలో ఎంఎస్ఎంఈ పార్కులను
## ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం

**వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ కి వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం** : ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎస్ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనపై 5 సూచనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ జిల్లాలోని ఉరవకొండ, తాడిపత్రి నియోజక వర్గాల్లో వచ్చే వారంలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేం దుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల్లో ఒక్కో చోట 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే వారంలో వాటి ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా పూర్తి చేస్తామన్నారు. సిఐఐ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన భవనాన్ని గుర్తిస్తున్నామని తెలియజేశారు. అనంతరం మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఏపీఐఐసి మేనేజర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసి మేనేజర్ మల్లికార్జున, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు





## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం** : రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని విధాలా ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వతేదీన శనివారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను తిరుపతి నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సెంటర్ ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.



---

# విష జ్వరాల నివారణకు వేగవంతమైన స్పందన

**డి.చర్లపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు...డి.చర్లపల్లిలో విష జ్వరాలపై వైద్యశాఖ అప్రమత్తం**

**ప్రజల కోసమే ప్రభుత్వం - వైద్యశిబిరంతో గ్రామంలో వైద్య సేవలు**

**బత్తలపల్లి** : సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండల పరిధిలో ఉన్న డి.చర్లపల్లి గ్రామంలో ఇటీవల విష జ్వరాలు (డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే జ్వరాలు) కేసులు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. అరుణ్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం గ్రామాన్ని సందర్శించి, అత్యవసర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒకసారి నీటి తొట్టెలు, డ్రమ్ములను ఖచ్చితంగా శుభ్రపరిచి ఆరబెట్టాలని సూచించారు. నీరు నిల్వ ఉంచే అన్ని భద్రతా ఏర్పాట్లు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ఇంటింటా లార్వా సర్వే, జ్వర సర్వే నిర్వహించి, ఫ్రైడే డ్రై డే



అనుసరణ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నివారణకు దోమతెరల వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పలు చోట్ల ప్రజలు వారం రోజులకంటే ఎక్కువ సమయం నీరు నిల్వ ఉంచుతుండటంతో దోమల లార్వా వృద్ధి చెంది ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో ప్రజలు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ, దోమల నియంత్రణ చర్యల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రతపై కూడా గ్రామ సచివాలయ సెక్రటరీకి అధికారికంగా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి వైద్యాధికారి డా. అరుణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, హెల్త్ ప్రొవైడర్ శ్రీదేవి, ఆరోగ్య కార్యకర్త దేవిడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### నేడు డంపింగ్ యార్డులో బయోమైనింగ్‌ను
## ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**రూ.12.217కోట్లతో 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపుకు శ్రీకారం**

**7డివిజన్లలో డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలను ప్రారంభించనున్న దగ్గుపాటి**

**అనంతపురం** : అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకా నికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు నేడు బయోమైనింగ్ కార్య క్రమాన్ని ప్రారంభించ నున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్ కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. మొత్తం రూ.12.217కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. నేడు ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్ లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం కోటి 70లక్షలతో ఈ పనులను చేపడుతున్నారు.



### ఏడాదిలో మేము చేసిన అభివృద్ధి గ్రామాల్లో
## స్పష్టంగా కనిపిస్తోంది

**సంక్షేమ పథకాలు అందాయన్న ఆనందం ప్రతి గడపలోనూ కనిపిస్తోంది**

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**నసనకోట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే**

**రామగిరి** : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గం గంపల్లి గ్రామంలో నిర్వహిం చిన సుపరిపా లన తొలి అడుగు కార్య క్రమంలో ఆమె పాల్గొన్నా రు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలుకరిస్తూ తమ అభిమానాన్ని చూపారు. సంక్షేమ పథకాల విషయంలో అంతటా సంతృప్తి కనిపించింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. బీసీ కాలనీలో 20లక్షలతో 4సీసీ రోడ్లు, విద్యుత్ పోల్స్, లైన్లు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యాలు వంటి వాటి గురించి ప్రస్తావించారు. ఇటీవల నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాలపై గ్రామస్థులు సంతోషంగా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారన్నారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో 1కోటి నిధులతో సిసి రోడ్లు, మెట్లు, రైలింగ్, గ్రానైట్ వేసిన విషయాన్ని స్థానికంగా గ్రామ పెద్దలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేవలం గంగంపల్లిని మాత్రమే కాకుండా నసనకోట పంచాయతీని నియోజకవర్గంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో 15ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంబిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి మొక్కను సంక్షరించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతులకు, మహిళలకు వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున రుణాలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.



### రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలపై ప్రజల్లో
## సంతృప్తి స్థాయిని పెంపొందించాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**ప్రభుత్వ పథకాలు సేవల ప్రజా స్పందనలు వంటి వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ వీసీ ద్వారా సమీక్షించారు**

**పుట్టపర్తి,** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ, %ూ%4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ విజయానంద్ మాట్లాడుతూ...ప్రభుత్వ సేవలపై ప్రజాస్పందనల సంతృప్తి స్థాయిని పెంపొందించే విధంగా పురోగతి సాధించాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సర్క్యులర్ ఎకానమీ క్లస్టర్స్ వంటి కార్యక్రమాల్లో జాప్యం లేకుండా పనులని పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల వారిగా ఎం ఎస్ ఎం ఈ పార్కుల స్థల పరిశీలన, స్టోన్ ఫౌండేషన్ వంటి తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సర్వీసులు,చెత్త సేకరణ, ఆర్టీసి సర్వీసులు,రేషన్ పంపిణీ, దీపం 2.0 వంటి ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రణాళిక బద్దంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నో ప్లాస్టిక్ క్యాంపెయిన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, P4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా జిల్లాలో మిగిలిన వున్న గ్రామాలను కవర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి, ధర్మవరం, పెనుగొండ, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆనంద్ కుమార్, ఎస్ ఎస్ వి శర్మ, సిపిఓ విజయ్ కుమార్, పరిశ్రమల జీఎం నాగరాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి డిడి సాంఘిక సంక్షేమ శాఖ శివ రంగ స్వామి డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి మైన్స్ డిడి పెద్దిరెడ్డి తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల
# సేవలు అమూల్యం

**- పీలేరు సర్పంచ్ ఎస్.హబీభ్ బాషా**

**పీలేరు, జూలై (పల్లె సాక్షి):** పంచాయతీ కార్మికుల సేవలు అమూల్యం అని పీలేరు సర్పంచ్ ఎస్.హబీబ్ భాషా అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో



కార్మికులతో కలసి నమస్తే సఫాయి కర్మచారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల చేస్తున్నటువంటి పారిశుద్ధ్య పనులను వెలకట్టలేమని అభివర్ణించారు. ఈ పరిస్థితుల్లో కార్మికులను గౌరవించడం వారితో మర్యాదపూర్వకంగా మెలగడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని అన్నారు. అనంతరం పంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులకు టవల్స్, మాస్కులు, చేతులకు గ్లౌజులను ఈఓఆర్డి లతీఫ్ ఖాన్, వార్డు సభ్యులతో కలసి పంపిణీ చేశారు.

## బతుకు బస్టాండు పాలు..
# ఇదెవరి పాపాలు..!

**పీలేరులో కూటమి ప్రభుత్వాన్ని వెక్కిరిస్తున్న పారిశుద్ధ్య లోపం**

**రవాణా శాఖ మంత్రి సొంత జిల్లా పీలేరు ఆర్టీసీ బస్టాండ్ లో విలయతాండవం చేస్తున్న పారిశుద్ధ్య లోపం**

**పట్టించుకోని పంచాయతీ అభివృద్ధి సలహా కమిటీ**

**పంచాయతీ వారిపై నెపం నెట్టి మాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్న ఆర్టీసీ యంత్రాంగం**

**ఇలాగైతే ఆదర్శ మేజర్ గ్రామ పంచాయతీ ఎలా సాధ్యం అంటున్న జనం**

**రాయచోటి, జూలై (పల్లె సాక్షి):** రాయచోటి జిల్లా పీలేరు గ్రామ పంచాయతీ పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్లు తయారైందని ప్రజానీకం ఛీ కొడుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఆర్టీసి







బస్టాండులోని పారిశుద్ధ్య లోపమే అని చెప్పక తప్పడం లేదు. పారిశుద్ధ్య లోపమే కాదు ఓవైపు అధికారుల పాపం కూడా ఇందుకు కారణమే. ఆర్టీసీ అధికారులు పంచాయతీ అధికారులపై నెపం నెట్టి తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్న తీరు కూటమి ప్రభు త్వంపై ప్రజాగ్రహానికి గురిచేస్తుంది. నాలుగు ప్రధాన పట్టణాలకు కేంద్రబిందువైన పీలేరు గ్రామపంచాయతీ దినది నాభివృద్ధి చెందుతోంది. ఓవైపు జాతీయ రహదారుల విస్తరణ మరోవైపు ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు జోరుగా సాగు తున్నాయి. ఈ నేపథ్యంలో పీలేరు గ్రామపంచాయతీ అనతి కాలంలో మున్సిపా లిటీగా అయ్యే అవకాశాలు కూడా ఉన్నట్లు సమా చారం. దీన్ని దృష్టిలో ఉంచుకొని పీలేరు మేజర్ గ్రామపంచాయతీ పై ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి దృష్టి సారించారు. ఇటీవల పీలేరు గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ ఏర్పాటు ఇందుకు నిదర్శనం. ఇంతవరకు బాగానే ఉన్నా మేజర్ గ్రామపంచాయతీకి సమర్థుడైన పంచాయతీ కార్యదర్శి లేకపోవడం ఓవైపు మరోవైపు అవినీతి ఆరోపణల నేపథ్యంలో సర్పంచ్ కు చెక్ పవర్ కు చెక్ పెట్టడం పంచాయతీ మౌలిక సదుపాయాలకు కాలయాపన జరుగుతోంది. ఓవైపు పంచాయతీ పరిధిలో పారిశుధ్య లోపం కొట్టుమిట్టాడుతూ ఉన్నా అభివృద్ధి కమిటీ సూచనలతో ఇన్ చార్జ్ ఈవో లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఎంతో కొంతమేర చెత్త సేకరణ జరుగుతోంది. అయితే ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మాత్రం మురుగునీటి కాలువలు స్తంభించి మురికి కూపంలో మారింది. ఈ విషయమై ఇటీవల పత్రికల్లో, ప్రసార సాధనాల్లో, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెలువడ్డాయి. దీనిపై ఆర్టీసీ జిల్లా స్థాయి అధికారి పోతురాజు తాను కలెక్టర్ పిఎ నంటూ జర్నలిస్టుపై బెదిరింపులు వెనువెంటనే క్షమాపణలు కోరడం కూడా జరిగింది. ఇంత జరిగినా ఆర్టీసీ బస్టాండులో మురుగునీటి కాలువ శుభ్రత గాని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గాని చేయకపో వడం కూటమి ప్రభుత్వంలో పారిశుద్ధ్యానికి ఇస్తున్న ప్రాముఖ్యతకు అద్దం పడుతోందని విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సొంత జిల్లా అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీ బస్టాండ్ లో పారిశుద్ధ్య లోపం ఇలా ఉంటే ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో పారిశుధ్యం ఎలా ఉంటుందోనని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను
# విజయవంతం చేయండి

**: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి, జూలై 17 : (పల్లె సాక్షి ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19 తేదీన జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించబడిన విధులను సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 19 వ తేదీన జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో విధుల నిర్వహణ కొరకు కేటాయించబడిన వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్, జిల్లా పంచాయితీ శాఖ, జాతీయ రహదారుల అధికారులు, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, తదితర అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో భాగంగా తూకివాకం వద్ద డ్రై వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్, కపిలతీర్థం, పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ప్రజా వేదిక కార్యక్రమంలో, ఏర్పేడు ఐఐటి లలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరింత ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు.

## పచ్చికాపలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న...
# మండల తెలుగు తమ్ముళ్లు

**వెదురు కుప్పం పల్లె సాక్షి ప్రతినిధి జూలై 17** మండలంలోని పచ్చికాఫలం పంచాయతీలోమన రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత లిశ్రీ నారాలి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, మన ప్రియతమ గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ డాక్టర్ వి ఎం. థామస్ సూచనలు , ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం గ్రామ పంచాయతీ నక్కలంపల్లి లో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు"లి లి17.7.2025 వలి తేదీ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న లి వెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు లోకనాథ రెడ్డి , నియోజిక వర్గం తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్,క్లస్టర్ -04 చంగల్ రాయ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు చాణిక్య ప్రతాప్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చంగల్ రాయులు, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వహణ కార్యదర్శి వెంకటరమణారెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ





సీనియర్ నాయకులు రాజశేఖర్ వర్మ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బృహస్పతి ,సీనియర్ నాయకులు జయరాం రెడ్డి ,గ్రామపంచాయతీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ , యువ నాయకులు యోగేష్ , యువ నాయకులు లోకేష్ , యువ నాయకులు శేఖర్ , శేషాద్రి, మనోహర్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పన్నీరు సెల్వం,యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు , బూత్ కమిటీ కన్వీనర్ , కో బూత్ కన్వీనర్, వెదురుకుప్పం మండలం డేటా అనలిస్ట్ మారేపల్లి మురళి,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య బిడ్డలు బావిలో తోసి చంపిన భర్త

**పాకాల, జూలై 17 (పల్లె సాక్షి ప్రతినిధి):** తిరుపతి జిల్లా పాకాల మండలం మద్దినాయునిపల్లి పెద్ద హరిజనవాడకు చెందిన గిరి తన భార్య హేమలత, ఇద్దరు





కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని బావిలో తోసి చంపేశాడు. ఆ తర్వాత గిరి సైతం గొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మద్దినాయునిపల్లె పంచాయతీ పెద్ద హరిజనవాడ గ్రామమునకు చెందిన గిరి కుటుంబ కలహాలతో తన భార్య హేమలత మరియు ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని మద్దినాయన పల్లి నుంచి కొమ్మి రెడ్డిగారి పల్లి కు వెళ్లే రోడ్డు మార్గం నందు రోడ్డు పక్కన ఉన్న పూడు బావిలోకి తన భార్య కుమార్తెలను తోసేసి చంపేశాడు. అనంతరం తన అన్న బాబు అనే వ్యక్తికి ఫోన్ చేసి నా భార్య బిడ్డలను బావిలో తోసి చంపాను అని చెప్పి నేను కూడా బావిలో దూకి చచ్చిపోతాను అని చెప్పాడు, బాబు వెంటనే విషయాన్ని తన గ్రామస్తులకు తెలియపరిచాడు. గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా గిరి బావిలో ఉన్నాడు. వెంటనే గ్రామస్తులు పైకి రా అని పిలవగా నేను రాను అని చెప్పి తన దగ్గర ఉన్న కత్తితో గొంతు కోసుకున్నాడు. వెంటనే గ్రామస్తులు బావిలోకి దూకి గిరిని వెలికి తీశారు. గ్రామస్తులు విషయాన్ని పాకాల పోలీస్ వారికి సమాచారం తెలియపరచగా వెంటనే పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికి గిరి అనే వ్యక్తి ప్రాణాలతో ఉండగా వెంటనే అతనిని పోలీసులు కొత్తకోట ప్రభుత్వాసుపత్రి కి తరలించి కుట్లు వేయించారు. తర్వాత మృతదేహాలను వెలికి తీశారు. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం గిరి మానసిక స్థితి బాగలేదన్నారు. పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రారంభానికి నోచుకోని సచివాలయ భవనం

**తిరుపతి జూలై 17 (పల్లె సాక్షి ప్రతినిధి ):** తిరుపతి రూరల్ మండలం పాడిపేట, ముండ్లపూడి గ్రామపంచాయతీల కొరకై ఏర్పాటు చేసిన సచివాలయ భవనం కట్టడం



పూర్తి చేసి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఇలాంటి భవ నాలు తిరుపతి రూరల్ మండ లంలో మరెన్నో పంచాయ తీలలో కూడా పదుల సంఖ్యలో కోట్లాది రూపాయలు వెచ్చించి ఘనంగా నిర్మించిన భవనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కనీసం ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించి సచివాలయ సిబ్బందిని ఈ భవనాల్లోకి మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## స్విమ్స్ ఆధ్వర్యంలో తడ, రామాపురంలో
# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**తిరుపతి, జూలై 17 (పల్లె సాక్షి ప్రతినిధి):** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం తడ మండలంలోని తడ పిహెచ్ సి, రామాపురం పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.




పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్సీలు
- జులై 18న మల్లాం, ఈశ్వరవాక.
- జులై 21న చిట్టమూరు, కాసరం.
- జులై 22న పిచ్చాటూరు, నాగలాపురం.
- జులై 24న నారాయణవనం, గుణపతిపాళెం.
- జులై 25న ఏర్పేడు, పాపానాయుడుపేట.

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామాపురం వైద్యాధికారులు డాక్టర్ ఎన్.మస్తానయ్య, డాక్టర్ విశ్వంత్, తడ వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను, డాక్టర్ పద్మావతి, సర్పంచ్ టికె.శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్వైజర్లు చిన్నస్వామి, మునిలక్ష్మి, మైథిలి, ఏఎన్ఎం సంపతి, గిరిజ, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిజి వెంకటేష్ ఆగడాలను అరికట్టండి

**తిరుపతి జూలై 17 ( పల్లె సాక్షి ప్రతినిధి):** తిరుపతిలోని పంగులూరి సీతమ్మ ఆర్య వైశ్య ధర్మసత్రంలో మాజీ ఎమ్మెల్యే, ఎంపి టిజి వెంకటేష్ ఆగడాలను అరికట్టాలని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం, శ్రీ పంగులూరి సీతమ్మ ఆర్య వైశ్య ధర్మసత్రం తిరుపతి అధ్యక్షులు పామిడి సత్యనారాయణ శెట్టి అన్నారు. తిరుపతిలోని సీతమ్మ భూముల వద్ద గురువారం సాయంత్రం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 42 ఎకరాల సీతమ్మ భూములను టిజి



వెంకటేష్ తన బంధువులవని వివాధాలు సృష్టిస్తున్నారని, రెండు రోజుల ముందు తిరుపతికి వచ్చిన టిజి వెంకటేష్ తన అనుచరులను పురమాయించి సీతమ్మ భూముల్లో స్థానిక ఆర్య వైశ్యులు లీజుకు తీసుకొని నిర్మించుకున్న ప్రహరీలను అక్రమంగా తొలగించడాన్ని సత్యనారాయణ శెట్టి తీవ్రంగా ఖండించారు. సీతమ్మ భూముల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. సీతమ్మ భూముల పరిరక్షణ కోసం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆల్యం, ధర్మసత్రం తరుపున మేము చేస్తున్న ధర్మ పోరాటానికి, సీతమ్మ వీలునామా అమలుకు అండగా ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిలవాలని సత్యనారాయణ శెట్టి విజ్ఞప్తి చేసారు.

# పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం


**బురదగా కొత్తపాలెం, ఎల్లూరు పంచాయతీ లలో సూపరిపాలనలో తొలిఅడుగు**

**ఇంటింటా కరపత్రాలు పంచిన పాశిం సునీల్ కుమార్**


**గూడూరు/చిట్టమూరు,జులై17 (పల్లె సాక్షి ప్రతినిధి)**



సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం 12వ రోజు లో భాగంగా బురదగాలికొత్తపాలెం, ఎల్లూరు పంచాయతీ నందు డోర్ టూ డోర్ ప్రచారం లో పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వం పాలనపై పై ప్రజల చెపుతున్న అభిప్రాయాలను తెలుసుకుంటు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ముందుకు సాగారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగ కుమ్మరపాలెం గ్రామం హరిజనవాడ నందు ప్రజల త్రాగు



నీటి కోసం 21.70 లక్షల రూపాయలతో నిర్మించిన ఓ. హెచ్. ఎస్. ఆర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ పంచాయతీ నందు ఇటీవల యర్రబోతు రామూర్తి కి 4.50 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్-ఎల్.ఓ.సి అందించారు,25 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సచివాలయం ను ప్రారంభించారు. పంచాయతీ లో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదు అన్నారు. ఎన్టీఆర్



భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకంను కూటమి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె సాక్షి
శుక్రవారం 18 జూలై, 2025

# గల గల పారే గంగమ్మ తల్లికి జలహారతి

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట... ఎల్లెల్సీలో జలహారతి చేసిన టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి





**పెద్దకడబూరు,జూలై 17 : (పల్లెసాక్షి ):** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు గ్రామ సమీపంలోని ఎల్లెల్సీ కాలువ సాగునీరు విడుదల కావడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ప్రత్యేక పూజలు చేసి జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా రమాకాంతరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ కు సకాలంలో వర్షాలు కురవడం రైతున్నలకు శుభ పరిణామమని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే వర్షాలు సకాలంలో పడవని వైసీపీ నేతల దుష్ప్రచారానికి ఈ పరిణామం చెంపపెట్టులాంటిదని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. అలాగే మండల పరిధిలోని ఎల్లెల్సీ కింద ఉన్న చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని వెల్లడించారు. అలాగే ఎల్లెల్సీ ద్వారా ఆంధ్రకు రావాల్సిన సాగునీటి వాటాను రాబట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ,సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున,టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, బొగ్గుల నరసన్న,ఇరిగేషన్ అధికారులు ఓబులేసు, గులాం, అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

**నీటి విడుదలతో గంగమ్మకు పూజలు...** పెద్దకడబూరు మండలం హెచ్ మురువణి గ్రామ రైతులకు చెన్నాపురం గ్రామం నందు ఎల్ఎల్సి కాలువ డిఈ. గంగవరం డిస్ట్రిబ్యూషన్ జేఈ పరమేష్ ఆధ్వర్యంలో మణికంఠ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కాసిమ్ సాగునీటి సంఘం అధ్యక్షులు ఈడిగా సత్య గౌడ గంగమ్మ తల్లికి జలహారతి చేసి రైతులకు సమృద్ధిగా సకాలంలో నీటి ద్వారా మేలు కలగాలని పంటలు బాగా పండాలని కోరుతూ పూజలు నిర్వహించారు.జల హారతిలో డి సి వైస్ చైర్మన్ నరసింహులు, డబ్ల్యు ఎఫ్ ప్రెసిడెంట్ ఎర్రమనాయుడు, చెన్నాపురం రైతులు తదితరులు పాల్గొని జల హారతి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఈ.పరమేష్, జేఈఈ.మణికంఠ,సాగు నీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల.. అప్రమతంగా ఉండాలి

### : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, జూలై 17: (పల్లె సాక్షి ప్రతినిధి):** పి 4 క్రింద పేదలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శి లను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో,%వీూణూ% లతో, మున్సిపల్ కమిషనర్లతో %ూ%-4 , స్వర్ణాంధ్ర %-%స్వచ్ఛాంధ్ర , సీజనల్ వ్యాధులు తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీనస్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర లో భాగంగా 3 వ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదం తో కార్యక్రమాలు చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రతి గ్రామం లో, వార్డులలో, మండల స్థాయి లో 3 వ శనివారంకార్యక్రమాలునిర్వహించాలని, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు అందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. మండల స్థాయిలో 100 మొక్కలను నాటాలని సూచించారు. ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొనే మహిళలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం పై అవగాహన పెంచాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ బాటిల్ ల వాడకంను తగ్గించినట్లయితే ప్లాస్టిక్ వినియోగంను అదుపు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జెడ్పి సిఈఓ, డ్వామా పీడీ, సిపిఓ, జిఎం డిఐసి, డిఆర్డిఏ పిడి తదితర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో మండలాలలోని ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ఇంటింటి సర్వే నిర్వహించేందుకు సూచనలు చేయాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అర్హులను గుర్తించడంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్స్ లో మరికొన్ని కుటుంబాలను ఈ కార్యక్రమం కింద నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి :** జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా పైప్ లైన్ లీకేజీ లు లేకుండా చూడాలని, నీటి కాలుష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, క్లోరిన్ , బ్లీచింగ్ స్ప్రే చేసి పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా పంచాయతి అధికారి, డి.ఎం.హెచ్.ఓ, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఎటువంటి సంఘటన జరిగినా వీరే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### చిత్తూరు అరుణాచల జూనియర్ కాలేజీ లో లీడర్షిప్

# శిక్షణా శిబిరం విజయవంతంగా ముగింపు

**చిత్తూరు, జూలై 17: (పల్లె సాక్షి ప్రతినిధి):** ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన లీడర్షిప్ శిక్షణా కార్యక్రమం ఈ రోజు అరుణాచల జూనియర్ కాలేజీ, చిత్తూరు లో




ఘనంగా ముగిసింది. పాఠశాల నిర్వహణలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ ముగింపు కార్యక్రమానికి సహాయ ప్రాజెక్టు సమన్వయకర్త శ్రీ వెంకటరమణ గారు ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధ్యాయుల లోపలి నాయకత్వాన్ని వెలికితీసేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు అయిన శ్రీ రాజేంద్ర గారు, శ్రీ గణపతి గారు, మరియు శ్రీమతి గిరిజ గారు ఎ యమ్ వో సుభాషిణి హాజరై ఉపాధ్యాయులను అభినందించారు. శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయుల చురుకైన భాగస్వామ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో పాఠశాల నాయకత్వం, బృందం నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, తరగతి నిర్వహణ, సమగ్ర విద్య వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఉపాధ్యాయులు శిక్షణ పద్ధతులకు మంచి స్పందన ఇచ్చారు. చివరగా, పాల్గొన్న 262 మంది ఉపాధ్యాయులకు అటెండెన్సు సర్టిఫికేట్ అందజేయబడినవి. కార్యటక్రమం అరుణాచల జూనియర్ కాలేజీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిసింది

### జులై 19 న తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా గౌ. ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ఎఎస్ఎల్ లో భాగంగా రేణిగుంట విమానాశ్రయం నందు ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**రేణిగుంట, జూలై 17: (పల్లె సాక్షి ప్రతినిధి):** గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జూలై 19 వ తేదీన తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం గారి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం %ూూూ% లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ శుభం బన్సల్, సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల జూలై 19 న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్ననున్నారని, అనంతరము ప్రజా వేదిక అనంతరం ఐఐటి ఏర్పేడు కార్యక్రమంలో పాల్గొని, తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు.

### స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో మరోసారి

# మెరిసిన తిరుపతి

### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేయర్, కమిషనర్

**తిరుపతి జూలై 17 (పల్లె సాక్షి చీఫ్ టి. రూప సుందర్ రెడ్డి):** కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్టాత్మకంగా అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు తిరుపతి నగరపాలక సంస్థ ఎంపికయ్యింది. గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫ్జైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ లతో కలసి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు అవార్డును అందుకున్నారు. మూడు లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి నగర నగర పాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ ను కైవశం చేసుకుంది. పరిశుభ్రమైన పరిసరాల ద్వారా ఆరోగ్యకర సమాజం సాధించే లక్ష్యంతో ప్రధాని మోదీ రూపొందించిన స్వచ్ఛ భారత్ విప్లవం కొనసా గుతోంది. ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో అవార్డులను ప్రకటిస్తూ మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్యతో పాటు పలువురు నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది, నగర ప్రజల తో పాటు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఈ అవార్డు సాధించగలిగామని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించగలుగుతామని ధీమా వారు వ్యక్తం చేశారు.






### స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు

# అంకితం : మేయర్ డాక్టర్ శిరీష

**సహచర కార్పొరేటర్లకు , కమిషనర్ గారి నేతృత్వం లోని అధికారులు , సిబ్బందికి అభినందనలు**

**తిరుపతి జూలై 17 (పల్లె సాక్షి ప్రతినిధి):** భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు "స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు" ను తిరుపతి నగర ప్రజల తరపున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటన లో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో నూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్టపతి గారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య గార్ల తో కలిపి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు.



లిస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ గారి నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాల కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్టపతి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే అది మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు మహిళలకు , బలహీన వర్గాల వారి కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాదాన్యత మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి గారు నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయినదని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మనం చేస్తున్నాం కాబట్టే 2020 – 24 కు లిస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నగర పరిశుభ్రతను , అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

# ఫిజియోథెరఫీపై ఉద్యోగులకు అవగాహన

**పెద్దకడబూరు,జూలై :(పల్లెసాక్షి ):**

పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం నందు గురువారం తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు నిజాం ఇన్సిట్యూట్ ఆఫ్ ఫిజియోథెరఫీ హైదరాబాద్ వారిచే రెవెన్యూ ఉద్యోగులకు ఫిజియోథెరఫీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరఫిస్టు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచుకొని ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఫిజియోథెరఫీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఫిజియోథెరఫీ ద్వారా మెడ, తల, వెన్ను, కాళ్ళు, చేతులు, నడుము మొదలైన నొప్పుల నివారణకు ఫిజియోథెరఫీ ఉపయోగపడుతుందన్నారు. మందుల ద్వారా కాకుండా కేవలం వ్యాయామం చేయడం ద్వారా ఎలా తగ్గించుకోవాలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ వెంకటేశ్వర్లు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జెర్మియా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు,ఆయా గ్రామాల వీఆర్వోలు,సర్వేయర్లు,వీఆర్ ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని
# కచ్చితంగా అమలు చేయాలి

**మార్కెటింగ్ శాఖ నిర్దేశించిన ధరలు అమలయ్యేలా చర్యలు**

**ఎస్టేట్ అధికారులకు దశ, దిశ నిర్దేశించిన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా**

జిల్లా పరిధిలో రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు, వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జాయింట్





కలెక్టర్ ఎస్.ఇలక్కియా అధికారులను ఆదేశించారు. నగరం లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో గురువారం మార్కెటింగ్, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు రైతు బజార్ల ద్వారా అమ్మకాలు నిర్వహించి రైతులు, వినియోగ దారులకు మేలు జరిగేలా రైతు బజార్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అర్బన్ లో తొమ్మిది, రూరల్ లో ఆరు మొత్తంగా 15 రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే కూరగాయలు, నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని రైతు బజార్లలో కచ్చితంగా అమలు చేయాలన్నారు. వ్యాపారాలు నిర్వహించే రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.రైతు బజార్లో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు. ఉదయం ఆరు గంటలకే అన్ని రైతు బజార్లలో ఎస్టేట్ అధికారులు విధులలో ఉండి ధరల పట్టికను సిద్ధంగా ఉంచాలన్నారు. మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలకే రైతు బజార్లలో అమ్మకాలు నిర్వహించేలా ఎస్టేట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పరిసరాలను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ ను మెరుగుపరచాలన్నారు. రైతు బజార్ల ప్రక్షాళనకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విధులలో అలసత్వం వహించిన, ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ఎస్టేట్ అధికారులను హెచ్చరించారు. సమావేశంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి. రాజబాబు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టి.సదుం సహకార సంఘం అధ్యక్షుడుగా...
# కొండా వెంకటరమణ

**తనకల్లు :** టి సదుం సహకార సంఘం నూతన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్ గా బాలసముద్రం కు చెందిన కొండా వెంకటరమణ



డైరెక్టర్లుగా నందిగాని పల్లికి చెందిన లోకేశ్వర్ రెడ్డి టీ సదముకు చెందిన చిలకల ఇస్మా యిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండ వెంకటరమణ మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అలాగే మాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామని రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని సహకార సంఘం అభివృద్ధికి సహకరిస్తామని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు.

## కక్ష్య సాధింపులు లేని...
# కూటమి ప్రభుత్వ పాలన

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**శింగనమల :** బుక్కరాయసముద్రం మండలం, వడియంపేట గ్రామం నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా



ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే బండారు శ్రా వణి శ్రీ ప్రజలకు కర పత్రాలు పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ పోడియంపేట గ్రామపంచాయతీలో 10 లక్షల రూపాయల సిసి రోడ్లను మరియు 10.59 లక్షలు రూపాయలతో కొత్త పైప్ లైన్ కొత్త బోర్వెల్ మరియు మోటర్ ను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.అలాగే ఎంపీపీ నిధుల కింద 8 లక్షల రూపాయల సిసి రోడ్లను మరియు 11 లక్షల రూపాయల సిసి డ్రైనేజీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుతోందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గతంలో కక్ష్య సాధింపులతో పెన్షన్లను వైసీపీ ప్రభుత్వం తొలగించడం చేసేది, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు.

**నేతన్నల ధీమా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ....**వడియంపేట గ్రామంలో ఇంటింటికీ యేడాది పాలన గురించి వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ, మగ్గం నేస్తున్న నేతన్న ఇంటికి వెళ్లి, కొద్దిసేపు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మగ్గం నేశారు. నేతన్నల కు ఉచిత విద్యుత్ యూనిట్లు ఇస్తున్నారని,అలాగే చేనేతలకు ఎన్టీఆర్ భరోసా కింద 50 ఏళ్ల కే పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నేతన్నల పక్కా ఇండ్ల నిర్మాణానికి అదనంగా రూ.50,000లు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందని పేర్కొన్నారు.

**విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ..** వడియంపేట గ్రామ పంచాయితీ తోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గ్రామస్తులు వినతి చేశారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వెంటనే స్పందించి,విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేయాలని తెలిపారు. సబ్ స్టేషన్ ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలని మండల విద్యుత్ ఎ.ఈ ని ఆదేశించారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలులో...
# కూటమి ప్రభుత్వం విఫలం

**మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు**

**బెల్లంకొండ జులై 17,పల్లె సాక్షి,**

సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పెదకూరపాడు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆరోపించారు. మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో గల కళ్యాణ మండపంలో గురువారం బాబు షూరిటీ- మోసం గ్యారంటీ అంశంపై మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో లేనిపోని హామీలు ఇచ్చిన సీఎం చంద్రబాబు వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.అరకొర హామీలను అమలు చేస్తూ...అన్నీ చేశామని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.మోసపూరిత హామీలతో సీఎం చంద్రబాబు చేసిన మోసాలను వైసీపీ





శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని కచ్చితంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ప్రస్తుతం ఒక సంస్కృతిని అవలంబిస్తున్నారని దానిని వీడనాడాలని ఇది ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదని అన్నారు.అనంతరం బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ అంశంపై రూపొందించిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి జడ్పిటిసి గాదె వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అన్నపురెడ్డి నర్సిరెడ్డి మాజీ ఎంపీపీ బద్దూరి చంద్రారెడ్డి ఉప ఎంపీపీ షేక్ షేహనాజ్ అహ్మద్ పాషా కో-ఆప్షన్ నెంబర్ కావూరి దరియా నాయకులు ప్రసాద్ రెడ్డి సాయి రెడ్డి వజ్రాల శ్రీనివాస్ రెడ్డి (డైమండ్)రుద్రపాటి హుస్సేన్ సర్పంచులు ఎంపీటీసీలు ఉపసర్పంచులు వివిధ హోదాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆహారపు అలవాట్లతోనే..
# మన ఆరోగ్యం పదిలం

**బద్వేలు , జూలై :17: పల్లె సాక్షి ప్రతినిధి** మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ సూచించారు. మండలంలోని నంది పల్లెలో జాతీయ డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమం జరిగింది.



విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలి. బయట కూల్ డ్రింక్స్ తీసుకోరాదని, మజ్జిగ, టెంకాయ నీళ్లు, చిక్కీలు, పాలు గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, పదార్థాలను తీసుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, లాంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దోమకాటు ప్రమాదమైనదని, దోమలను అంతమొందించడమే పరిష్కారం అన్నారు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ, జ్వరాలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలని, ఇంటి వద్ద కాన్పులు అయితే ప్రమాదకరమన్నారు. అత్యవసర సమయములలో 108 ను ఉపయోగించుకొని ఆసుపత్రులకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, సిహెచ్ఓ జోష్నా, ఏఎన్ఎంలు నాగమ్మ, రాములమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీ గురు సార్వభౌముడుకి
# విశేష పూజలు

**సువర్ణ,బంగారు రథోత్సవం పై శ్రీ ప్రహ్లాద రాయరు ఊరేగింపు**

**మంత్రాలయం జూలై 17 టుడే పల్లె సాక్షి:-** మంత్రాలయం పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం కావడంతో భక్తులతో కిక్కిరిసింది. శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందానికి వేకువ జామున నుండే విశేష పూజలు అర్చకులు నిర్వహించారు. వివిధ పూజల్లో భాగంగా గురువారం సాయంత్రం ఏడు గంటలకు శ్రీ మఠం ప్రాకారంలో రథోత్సవ కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా శ్రీ రాఘవేంద్ర స్వామి అవతార పురుషుడైన ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయరు ను రజత అంబారీ,కొయ్య, వెండి ,బంగారు,నవరత్న రథోత్సవం పై ఆశీనులు చేసి అశేష భక్తజన వాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళవాయిద్యాల నడుమ, భక్తుల గోవిందా నామ స్మరణ నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. నవరత్న



రథోత్సవం పై శ్రీ ప్రహ్లాద రాయరు ఊరేగింపు భక్తులను ఎంతో విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం శ్రీ ప్రహ్లాద రాయరు ను పల్లకిలో ఊరేగించి ఊంజల మండపం లో ఊంజల సేవ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం పీఆర్వో ఐ.పి.నరసింహ మూర్తి, అసిస్టెంట్ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, అర్చకులు వేదవ్యాస, ,గురు స్వామి,, నరసింహ స్వామి, గేట్ ప్రహ్లాద , సెక్యూరిటీ సూపర్వైజర్స్ , మూర్తి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బద్వేలులో ఎరువుల దుకాణాలపై
# విజిలెన్స్ అధికారుల తనిఖీ..


**బద్వేలు , జూలై :17: పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్, గోపవరం మండల ఎరువుల దుకాణలపై విజిలెన్స్ స్క్వాడ్ వెంకటేశ్వర్లు తనిఖీ



నిర్వహించారు, గోపవరం మండలం లోని సాయికృష్ణ ట్రేడర్స్ లొ లైసెన్స్ లు, స్టాక్ రిజిస్టర్లు, మరియు స్టాక్ గోడౌన్ లను తనిఖీ చేశారు.తరువాత బద్వేలు మండలం లోని మనగ్రోమోర్ సెంటర్ ని తనిఖీ నిర్వహించారు, రైతులకు ఎరువులు, పురుగు మందులు ఏంఆర్పి ధరలకే అమ్మాలని చూసించారు, అలాగే స్టాక్ బోర్డు(ధరలపట్టిక) తప్పనిసరిగా అప్డేట్ చేయాలని సూచించారు.ఈ తనిఖీల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు రామక్రిష్ణ, జేడిఏ ఆఫీస్ వ్యవసాయ అధికారి గోవర్ధన్, గోపవరం మండల వ్యవసాయ అధికారి విజయరావు, బద్వేల్ మండల వ్యవసాయ అధికారి అరుణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్టెన్ సెర్చ్ చేపట్టిన పోలీసులు


**ఓడీ చెరువు :** మండల కేంద్రంలోని షాదీ మహల్ ప్రాంతంలో సిఐ నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఓడిసి పోలీసులతో కలిసి నల్లమాడ, అమడగూరు మండలాల కు చెందిన పోలీసులు కార్టెన్ సెర్చ్ చేపట్టారు.సమీప ప్రాంతంలోనే ప్రతి ఇంటిని తనిఖీ చేసి సోదాలు చేపట్టారు. అనుమానిత ఇళ్లతో పాటు పాత నేరస్తుల ఇళ్ళను సైతం తనిఖీ చేసి గొడవలకు వెళ్లొద్దని హెచ్చరించారు. అదేవిధంగా గుడిసెలు వేసుకొని ఉన్న వలసదారుల ఇళ్ళ ను సైతం సోదాలు చేసి వారికి పోలీసుల నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.



ప్రతి ఒక్కరూ మహిళా చట్టాలతో పాటు డయల్ 100, దిశా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా యువకులు జూదం, గ్యాంబ్లింగ్,మట్కా, పేకాట,మద్యం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ నరేందర్ రెడ్డి సూచించారు. వాహనాలు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని గొడవలకు వెళ్లొద్దని శాంతియుత వాతవరనంలో ప్రతి ఒక్కరు గడపాలని సిఐ వారికి తెలియజేశారు.

# నాసిరకంగా బ్రిడ్జి పనుల నిర్మాణం.. పట్టించుకోని అధికారులు

**పోరుమామిళ్ళ, జూలై :17: పల్లె సాక్షి :** బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలంలోని ఉప్పులూరు పిట్టికుంట రెండు ఊర్లకు మధ్యలో ఒక వంతెన నిర్మాణం జరుగుతుంది, ఈ వంతెన నిర్మాణం నాసిరకంగా ఉందని పలు ఫిర్యాదులు జనసేన పార్టీ దృష్టికి రావడంతో గురువారం జనసేన పార్టీ బద్వేల్ ఇంచార్జ్ బసివి రమేష్ పరిశీలించగా నిర్మాణంలో నాశిరకం ఇసుక, నాసిరకం కంకరతో ప్రతి ఒక్కటి కూడా నాణ్యత లేకుండా వాడటం చూసి ఈ నిర్మాణం ఏమిటని కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డిని, %రాజు% నారాయణరెడ్డిని ప్రశ్నించగా ఏ రకమైన కడ్డీలు ఎక్కడ దొరికే ఇసుకైనా, కంకర్ అయినా ఏవైనా వాడొచ్చని వివరణ ఇచ్చారు. దీంతో జనసేన బద్వేల్ ఇంచార్జి రమేష్ మీడియాతో వాళ్ళు చెప్పిన అంశాలను తెలియజేసి పార్టీ ఆఫీస్ దృష్టికి మరియు పంచాయతీరాజ్ శాఖ ఆఫీసుకి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ జనసేన ఇంచార్జి రమేష్ తో పాటు





నంద కిషోర్, జనసేన పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు పుల్లూరు ఖలీల్ భాషా, రామ్మోహన్, సురేంద్ర, సిద్దయ్య వీరితో పాటు పోరుమామిల్ల మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, నగిరి రమణయ్య, కోటపాటి వెంకటేష్, మనోహర్, తమ్మిశెట్టి రమణయ్య, శ్రీకాంత్, మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

### మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు 17 రోజులు సందర్భముగా ప్రభుత్వం ఇచ్చిన ఒప్పంద లను తక్షణమే అమ్మలు చేయాలని

# సిఐటియు డిమాండ్

**ఎమ్మిగనూరు జూలై 17,టుడే పల్లెసాక్షి** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల 17 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని కారుణ్య



పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళన ఎమ్మిగనూరులో పాత మున్సిపల్ ఆఫీసు ముందు నిరసన నిర్లక్ష్యం వహిస్తే పోరాటాలు ఉధృతం చేస్తాం సిఐటియు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు పాటు సమస్యల పైన సమ్మె చేశారు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న వాటిని తక్షణమే అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పాత మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే ఇస్మాయిల్ జి నాగరాజు బి కేసన్న సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ 2024 జనవరి 11 వరకు చేసిన 17 రోజులు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గ్రాచ్యూటీ పెన్షన్ వారసత్వ హక్కు మెడికల్ సెలవులు కారుణ్య పోస్టులు భర్తీ చేస్తామని మున్సిపల్ రాష్ట్ర అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను వీరి సమస్యలను పట్టించుకోవడంలేదని ఎన్నికల సభల్లో సమ్మె శిబిరంలోకి వచ్చి మా పార్టీ అధికారంలోకి వస్తే మిమ్మల్ని రెగ్యులర్ చేస్తా సమాన పనికి సమాన వేతనం ఇస్తాం గ్రాజువిటీ ఇస్తాం పెన్షన్ సౌకర్యం కల్పిస్తాం కారుణ్య పోస్టులు భర్తీ చేస్తాం వారసత్వ హక్కు ఉద్యోగాలు కల్పిస్తాం తదితరు అంశాలు సమ్మె శిబిరంలోకి చంద్రబాబునాయుడు గారు ప్రస్తుత సీఎం గారు ప్రస్తుత ఐటి శాఖ మంత్రి లోకేష్ గారు స్థానిక శాసనసభ్యులు జై నాగేశ్వర్ రెడ్డి గారు తదితరులు హామీలు ఇచ్చారని కానీ ఇచ్చిన హామీలను నేటికీ పరిష్కరించకపోగా అప్కాస్ ను రద్దు చేసి కాంట్రాక్టు పద్ధతి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం కార్మికులకు నష్టం చేస్తుందని అలాగే కూటమి ప్రభుత్వం కార్మికులపై ఎనిమిది గంటల పని విధానం పై మరొక నాలుగు గంటలు పని భారం పెంచారని ఈ అంశాలు పరిష్కారం కై రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఎమ్మిగనూరు మున్సిపల్ కార్మికులు పాత ఆఫీసు ముందు నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కే రాజా మత్ బి మునీంద్ర నరసోజి ఎస్ వీరేష్ మల్లికార్జున మహేంద్ర మా బి సీను యు లక్ష్మన్న రంగన్న చిదానంద నరేష్ కార్మికులు పాల్గొన్నారు

# ఇంకా తేరువని ఫర్టిలైజర్ దుకాణాలు

### కొనుగోలుకు పట్టణాలకు పల్లె రైతులు

### ఇదేం కర్మ అంటున్న అన్నదాతలు

**బెల్లంకొండ జూలై 17,పల్లె సాక్షి,** మండలంలో మూడవ రోజు గురువారం కూడా ఫర్టిలైజర్ షాపులు బంద్ చేపట్టారు.దీంతో అన్నదాతలు పల్లెల నుండి పురుగు మందులు



కొనుగోలుకు పట్టణాలకు పయనమయ్యారు. మండల కేంద్రానికి వచ్చిన కొంతమంది రైతులు మాకు ఇదేం కర్మ అంటూ అసహన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వ్యవసాయ విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారుల తనిఖీలు ఉంటాయంటూ షాపులు బంద్ చేయడం జరిగిందని ఇరువురి మాట...ఈ మాటలు ఎలా ఉన్నా ప్రస్తుత పరిస్థితుల్లో అన్నదాతల గోస వర్ణన తీతం...ఓ పక్క వరుణుడు మొఖం చాటేయ్యగా.. మరొపక్క మోటార్ బోర్ నీళ్లతో రైతులు అరకురా సాగు చేసుకుంటూ మందుల కోసం మండలానికి వస్తే ఇక్కడ ఒక పెద్ద గోసగా తయారైందని వారు పేర్కొంటున్నారు.ఈ అధికారులు వచ్చేది ఎప్పుడో... తనిఖీలు చేసే దేన్నడో..! కానీ మా పరిస్థితి మాత్రం చాలా దయానికరంగా ఉందంటున్నారు.అన్నదాతలు.. ఒకవేళ అధికారులు తనిఖీలు చేపడితే..అన్ని దుకాణాలు తనిఖీలు చేస్తారా... కొన్ని దుకాణాలు తనిఖీలు చేసి మామా అనిపిస్తారా...అనే సందేహం నెలకొని ఉంది.ఏది ఏమైనా ఫర్టిలైజర్ దుకాణాలు మూసివేయడంతో అన్నదాతల పరిస్థితి ఘోరంగా తయారైంది.. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే...! సాయంత్రం 5:00 గంటల తర్వాత కొన్ని ఫెర్టిలైజర్ షాపులు తెరవడం గమనార్హం..

### ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి...

# నగదు ప్రోత్సాహ బహుమతి

**బద్వేలు, జూలై :17: పల్లె సాక్షి ప్రతినిధి** : కడప జిల్లా బద్వేలు పట్టణంలోని ఎస్ కే పి జూనియర్ కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి గురువారం



నగదు ప్రోత్సాహక బహుమతి కళాశాల ప్రిన్సిపల్ బసవయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలని కోరుకుంటున్నానని అలాగే మా కళాశాలలో చదివే విద్యార్థులకు మంచి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహ బహుమతులు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఫిజిక్స్ లెక్చరర్ సుబ్బారావు, కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాసులు, జువాలజీ లెక్చరర్ సుకన్య ,మ్యాథ్స్ లెక్చరర్ భాగ్యలక్ష్మి, కళాశాల పిడి ఓబుల్ రెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులందరికీ...

# సంక్షేమ పథకాలు అందిస్తాం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమములో తెదేపా నాయకులు వెల్లడి







**పెద్దకడుబూరు జూలై 17 (పల్లెసాక్షి )** మండల పరిధిలోని కల్లుకుంట గ్రామం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి,టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షులు దాసప్ప రెడ్డి,అధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు కలసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ అడిగి తెలుసుకున్నారు.గతంలోఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని దశల వారీగా పూర్తి స్థాయిలో ఏడాది కాలంలోనే అమలు చేస్తున్నామని, ఇంకా 4 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే మా కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలియజేస్తూ త్వరలోనే రోడ్డు సమస్యలను పరిష్కరిస్తామని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ అధ్యక్షులు దాసప్ప రెడ్డి,బి సంజీవయ్య, రంగాపురం నరసింహులు, తాయన్న, బూత్ ఇన్చార్జి టి.నర్సప్ప, బిటి.తిక్కన్న, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఈఓపిఆర్డి బాధ్యతలు స్వీకరణ

**ఉయ్యాలవాడ, జూలై 17:(టుడే పల్లె సాక్షి)** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో



ఈవోపీఆర్డిగా నాగలక్ష్మమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు పాణ్యం మండలానికి బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. నాగలక్ష్మమ్మ కోవెల కుంట్ల మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ఉండేది. ఇటీవల సీనియర్ అసిస్టెంట్లు, ఏవోలకు జిల్లాల్లో పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ఈమె పదోన్నతిపై ఉయ్యాలవాడకు ఈఓపిఆర్డిగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్లు సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు

### సర్వసభ్య సమావేశం బి మరోసారి కార్యదర్శిగా

# ముస్తాక్ అహ్మద్ ఏకగ్రీవం

**ఎమ్మిగనూర్ జూలై 17 పల్లె సాక్షి :** రాజేశ్వరి మీటింగ్ హాల్ ఏపీఎస్ఆర్టీసీ పి టీ డీ ఎమ్మిగనూరు డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం




జరిగినది. నూతన డిపో కమిటీ ఎన్నికలో భాగంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి ,జోనల్ కార్యదర్శి %వీ% చెన్నారెడ్డి గారు, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ రీజినల్ అధ్యక్షులు%చీ =% నాయుడు మరియు రీజినల్ కార్యదర్శి PM D ఇస్మాయిల్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి రీజినల్ అధ్యక్షులు N R నాయుడు అధ్యక్షత వహించి నూతన డిపో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డిపో గౌరవ అధ్యక్షులుగా తిక్క రెడ్డి నిముఖ్య సలహాదారుడువై . ఆర్.చంద్రా కండక్టర్, డిపో అధ్యక్షులు ఎస్. ఎం. రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి. గంగన్న ఎల్. హెచ్. డిపో సెక్రటరీ ముస్తాక్ అహమ్మద్ కండక్టర్, గ్యారేజ్ అధ్యక్షులు డి. ఎస్. ఎస్. వలి హెల్పర్ గ్యారేజ్ సెక్రటరీ కె.వి. భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో రెండవ దఫా డిపో సెక్రటరీగా ఎన్నికైనటువంటి ముస్తాక్ అహ్మద్ ని ఎమ్మిగనూరులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కిష్టాపురంలో తాగునీటి సమస్య

**వెల్దుర్తి జూలై 17 పల్లె సాక్షి)** మండలంలోని కిష్టాపురం గ్రామంలో వారం రోజు నుండి తీవ్రంగా ఉన్నది. ప్రభుత్వం పరిష్కారం చేయాలని నీటి కోసం గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడైనా అధికారులు పట్టించుకోని నీటి సమస్య పరిష్కరించాలని గ్రామ నాయకుడు సుబ్బారెడ్డి తెలిపారు గ్రామ ప్రజలకు



తాగునీరు అందించాలని గ్రామ ప్రజలు జయ స్వామి రామకృష్ణ సురేష్ కుమార్ అన్న భాస్కర రామకృష్ణ చంద్ర దాసులు రాము పుల్లయ్య ఎల్ల స్వామి గొల్ల భాస్కర్ గ్రామంలో నీ సమస్య తీవ్రంగా ఉందని వారు తెలిపారు

### ఎరువుల దుకాణముల

# ఆకస్మిక తనిఖీలు

**వెల్దుర్తి జులై1 7 పల్లె సాక్షి** వెల్దుర్తి పట్టణములోని ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలు దుకాణములను ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణములలోని రిజిస్టర్లను, స్టాకు





బోర్డులను, లైసెన్స్ లను, అనుమతి పత్రాలను, గోడౌన్ లలో ఉన్న ఎరువుల నిల్వలను తనిఖీ చేయడం జరిగింది శ్రీ లక్ష్మి దత్త వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ సాయి కృష్ణ ఫర్టిలైజర్స్, ధరణి ఫర్టిలైజర్స్ మరియు రేణుకా మాత ఆగ్రో ఏజెన్సీస్ ఎరువుల దుకాణములలో స్టాకు రిజిస్టరుకు మరియు ఈపాస్ మిషన్ భౌతిక నిల్వల స్వల్ప వ్యత్యాసం ఉండడం వల్ల 23 మెట్రిక్ టన్నులు 6లక్షల 11 వేల విలువ గల ఎరువులను తగిన పత్రాలు చూపే వరకు తాత్కాలికంగా క్రయా విక్రయాలు నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందిడీలర్లు రోజు వారీగా స్టాకు బోర్డులు మరియు స్టాకు రిజిస్టర్లను విధిగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది ఎరువులను తప్పనిసరిగా ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే క్రయవిక్రయాలు జరపాలని ఆదేశించడం జరిగినది అనుమతి లేని ఎరువులు, పురుమంధులు మరియు విత్తనాలు రైతులకు అమ్మితే అట్టి వారి పై చట్ట ప్రకారము చర్యలు తీసుకొనబడును MRP కి మించి రైతులకు ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలు విక్రయించరాదని ఆదేశించడం జరిగిందిహాజరైన అధికారులు1. శ్రీ. కే .ఐ. సుదర్శన్ రాజు గారు, ADA, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయము, గుంటూరు. 2. శ్రీ. యు. వెంకట ప్రసాద్ గారు, SI, విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్, 3. శ్రీ. ఏ. మోహన్ విజయ్ కుమార్ ADA, పత్తికొండ4. ఆర్. అక్బర్ బాషా, మండల వ్యవసాయ అధికారి, వెల్దుర్తి

### సింగల్ విండో అధ్యక్షునిగా...

# ప్రమాణ స్వీకారం చేసిన రమాకాంత్ రెడ్డి

**వెల్దుర్తి జులై 17 ( పల్లె సాక్షి) :** వెల్దుర్తి సొసైటీ సింగల్ విండో అధ్యక్షునిగా బి రమాకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారం కి తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. మెంబర్లుగా జి కోదండపాణి డి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం 10 గంటలకు సొసైటీ కార్యాలయంలో బొమ్మన శివ శంకర్ రెడ్డి కుమారుడు బొమ్మన రమాకాంత్ రెడ్డి సొసైటీ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారం కి తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీపీ సుబ్బరాయుడు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ కాంత రెడ్డి తెలుగుదేశం మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డి రామళ్లకోట రామకృష్ణ ఆచారి హాజరయ్యారు. రమాకాంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని రకాలుగా సహాయపడతానని ప్రభుత్వం ఇచ్చే పథకాలు రైతుల పందేలా





చూస్తానని రైతుల కోసం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం అనకు పూలమాలలు వేసి ఫోటోలు దిగారు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు సంతోషంగా ఆయనను పలకరించి పూలమాల వేశారు.. అనంతరం సొసైటీ ఆఫీస్ నుండి ర్యాలీగా పాత బస్టాండ్ లోని తెలుగు తల్లి విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాముడు ఎల్ల నాగిరెడ్డి బజారు ఐజయ్య సుబ్బారెడ్డి రామకృష్ణ రామచంద్రుడు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com